# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి




## నేరాల ఛేదనలో పోలీస్ జాగిలాల సేవలు కీలకం: ఎస్పి



**ప్రజాపక్షం/జగిత్యాల:** నేరాల చేదనలో పోలీస్ జాగిలాల సేవలు కీలకమని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా పోలీస్ విభాగానికి చెందిన రాఖీ అనే నూతన పోలీస్ జాగిలం ఇటీవల హైదరాబాద్‌లోని మొయినాబాద్‌లో 8నెలల శిక్షణను విజయవంతంగా జిల్లాకు వచ్చిన సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్‌ను డాగ్ హ్యాండ్లర్ మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రశంసా పత్రాన్ని రమేష్‌కు అందజేసి అభినందించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ నేరాల చేధనలో ముఖ్యంగా పేలుడు పదార్థాల గుర్తింపు, మాదక ద్రవ్యాల స్వాధీనం, నిందితుల గాలింపు , తప్పి పోయిన వ్యక్తుల ఆచూకి గుర్తించడం తదితర సందర్భాల్లో జాటిలాల సేవలు అమూల్యమని పేర్కొన్నారు. రిజర్వ్ ఇన్‌స్ఫెక్టర్ సైదులు తదితరులు ఉన్నారు.

# ఫెర్టిలైజర్ యాప్ సేవలు రైతులు వినియోగించుకోవాలి

### జిల్లాలో ఎరువులకు కొరత లేదు
### ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** రైతులు ఎరువుల కోసం పడే ఇబ్బందులు దూరం చేసేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ఫెర్టిలైజర్ యాప్ సేవలు వినియోగించుకోవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. తంగళ్ళపల్లిలోని గ్రోమోర్ ఎరువుల షాప్ లో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఫెర్టిలైజర్ యాప్ ద్వారా ఎందరు రైతులు ఎరువులు బుకింగ్ చేసుకున్నారు? ఎందరు తీసుకువెళ్లారో ఆరా తీసి.. రిజిస్టర్లు పరిశీలించారు. యాప్ ద్వారా ఎరువులు కొనుగోలు చేసిన రైతుల వివరాలను రిజిస్టర్లలో తనిఖీ చేశారు. షాప్ లో నిన్న రాత్రి స్టాక్ వివరాలు, ఈ రోజు ఉదయం స్టాక్ వివరాలు పరిశీలించారు. అలాగే గోడౌన్ లో ప్రస్తుతం ఉన్న ఎరువుల నిలువలను అక్కడ ఉన్న సిబ్బందితో లెక్కింపజేసి సరి చూసారు. అనంతరం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లా డుతూ.. రాష్ట్ర వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ఫెర్టిలైజర్ యాప్ రైతులు డౌన్ లోడ్ చేసుకోవాలని, దాని ద్వారానే ఎరువులు బుకింగ్ చేసుకోవాలని స్పష్టం చేశారు. అన్ని ఫెర్టిలైజర్ షాప్ లు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వద్ద వద్ద రైతులకు సహాయం అందించేందుకు హెల్ప్ డెస్క్, ఒక సహాయకుడు ఉంటారని పేర్కొన్నారు. జిల్లాలోని రైతులందరూ యాప్ లో యూరియా బుక్ చేసుకుని తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు నిత్యం తమ పరిధిలోని అన్ని ఎరువుల షాపుల్లో తనిఖీ చేయాలని సూచించారు. యాప్ డౌన్ లోడ్, బుకింగ్ విషయంలో రైతులకు అందుబాటులో ఉండి.. సేవలు అందించాలని ఆదేశించారు. జిల్లాలో ఈ నెల 1 వ తేదీ నుంచి ఈరోజు వరకు 92 వేల 735 సంచుల యూరియా వచ్చిందని, యాప్ ద్వారా జిల్లాలోని 84 వేల 68 మంది రైతులు ఎరువుల కోసం బుకింగ్ చేసుకున్నారని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. 79 వేల 948 మంది కొనుగోలు చేయగా, ఇంకా 11వేల 694 నిలువ ఉందని, 740 మంది రైతులు యూరియా కోసం బుకింగ్ చేసుకుని ఇంకా తీసుకువెళ్ల లేదని వివరించారు. జిల్లాలో ఎరువులకు కొరత లేదని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు. పరిశీలనలో ఏడీఏ ప్రదీప్, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు తదితరులు ఉన్నారు.



### రెండో విడత పత్తి దిగుబడిపై
# రైతుల ఆందోళన



**ప్రజాపక్షం/రెబ్బన:**పత్తి సాగుకు పేరుగాంచిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఈ ఏడాది రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విత్తనాలు వేసే సమయంలో వర్షాలు లేక పంట మొలకెత్తకపోవడంతో మళ్లీ మళ్లీ విత్తటం వల్ల పెట్టుబడి భారం పెరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు యూరియా కొరత కారణంగా ప్రత్యామ్నాయ ఎరువులు వాడాల్సి రావడం ఖర్చును మరింత పెంచిందని వారు పేర్కొన్నారు. పంట చేతికొచ్చే తరుణంలో కురిసిన భారీ వర్షాలకు పత్తి కాయలు కుళ్లిపోయి దిగుబడి తగ్గిందని, కూలీల కొరత వల్ల రెండో విడత పత్తిని తీయడం కష్టంగా మారిందని, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కూలీలు మొదటి విడత మాత్రమే తీసి వెనుదిరిగారని రైతులు వాపోతున్నారు. ఆశించిన దిగుబడి లేక, పెట్టుబడి పెరగడంతో పత్తి రైతులు తీవ్ర నష్టాల్లో కూరుకుపోయారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రమైన సిసిఐ గడువును ఫిబ్రవరి 20వ తేదీ వరకే నిర్ణయించడంపై రైతులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ గడువును మార్చి 20 వరకు పొడిగించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఒకవేళ సిసిఐ కేంద్రాలు మూతపడితే ప్రైవేటు వ్యాపారులు తక్కువ ధరకే కొనుగోలు చేస్తూ తమను దోచుకుంటారని రైతన్నలు ఆందోళన చెందుతున్నారు.

### ఛత్రపతి శివాజీ జయంతి వేడుకల్లో పాల్గొన్న
# రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**ప్రజాపక్షం/వేములవాడ:** వేములవాడ అర్బన్ మండలం ఆరపల్లి గ్రామంలో,పట్టణ పరిధిలోని అయ్యోరు పల్లిలో, రూరల్ మండలం జయవరం గ్రామంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూదేశ వ్యాప్తంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయని శివాజీ ఆలోచనలను ముందుకు తీసుకోవాలసిన అవసరం ఎంతైనా ఉందని, అణిచివేతకు,నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా ఆయన పోరాటాలు చేశారని అన్నారు. ధర్మం కోసం చేసిన పోరాటం మరువలేనిది. ఈ తరం యువత చత్రపతి శివాజీ చరిత్ర తెలుసుకొని ముందుకు పోవాలని. శివాజీ అందరివాడు ఏ ఒక్కరికే చెందిన వారు కాదు. నేడు నూతన గ్రామ పంచాయతీ బిల్డింగ్ ప్రారంభోత్సవం చేసుకోవడం శుభపరిణం.గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలి,ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను ప్రజలకు చేరవేయాలి. ముంపు గ్రామాల ప్రజల సమస్యలు పరిష్కారం కోసం కృషి,ఆరపల్లి గ్రామంలో పలు సమస్యల పరిష్కారం చేస్తాం.సంకెపల్లి లో గెజిట్ సమస్య పరిష్కరిస్తాం,మసిపూసి మారేడు కాయ చేయడం నాతో కాదు.మీ సమస్యల పై అసెంబ్లీలో మాట్లాడటం జరిగింది. త్వరలోనే వాటికి శాశ్వత పరిష్కారం చేస్తాం.మహిళా సంఘం భవనాలకు 10 లక్షల మంజూరు చేశామని అన్నారు.



# రాష్ట్రస్థాయి సిఎం కప్ బేస్‌బాల్ పోటీలో పెద్దపల్లి జట్టు

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "లోకల్ టు గ్లోబల్" నినాదంతో నిర్వహిస్తున్న సీఎం కప్ 2025 క్రీడా పోటీలు హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియం వేదికగా ఘనంగా జరుగనున్నాయి.ఈ పోటీల్లో భాగంగా నిర్వహించే సీఎం కప్ రెండో ఎడిషన్ రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో పెద్దపల్లి జిల్లా జట్టు ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ ముందుకుసాగుతుందని జిల్లా బేస్‌బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి భాష బోయిన వాసు తెలిపారు.జిల్లా క్రీడాకారులు క్రమశిక్షణతో శిక్షణ పొందుతూ, రాష్ట్రస్థాయిలో తమ ప్రతిభను చాటేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. పోటీల్లో మంచి ఫలితాలు సాధించి పెద్దపల్లి జిల్లాను నెంబర్ వన్ స్థానంలో నిలిపేందుకు జట్టు కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా క్రీడాకారులకు ప్రజాప్రతినిధులు, క్రీడాభిమానులు సంపూర్ణ మద్దతు అందించాలని కోరారు. సీఎం కప్ వంటి పోటీలు గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయి వరకు క్రీడాకారులను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన తెలిపారు.



## కొండగట్టు అంజన్న 43 రోజుల హుండీ ఆదాయం కోటి 16 లక్షలు

**ప్రజా పక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట గ్రామం కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయానికి ఒక కోటి 16 లక్షల 4438 ఆదాయం వచ్చిందని ఆలయ కార్య నిర్వహణ అధికారి వెల్లడించారు.గురువారం లలిత సేవా ట్రస్ట్, రాజన్న సిరిసిల్లా జిల్లా ఆధ్వర్యంలో 43 రోజులకు గాను 14 హుండీలను విప్పి లెక్కించగా ఈ ఆదాయం వచ్చిందన్నారు. హుండీలు లెక్కింపు చేయగా వచ్చిన మిశ్రమ వెండి, బంగారము తిరిగి బ్యాగ్ లో వేసి సీల్ చేసి హుండీలో భద్రపరచమని వివరించారు.199 విదేశీ కరెన్సీ నోట్లు వచ్చినట్లు ఈ వో శ్రీకాంత రావ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జగిత్యాల దేవాదాయ శాఖ పరిశీలకులు రాజమోగిలి, పర్యవేక్షణలో ఆలయ, ఏఈవో గుండి హరిహరనాథ్, సూపరిండెంట్ డి. సునీల్ కుమార్ ,ఆలయ ప్రధాన అర్చకులు రామకృష్ణ, రఘు,ఆలయ సిబ్బంది, ఏ.ఎస్.ఐ, మహిళా కానిస్టేబుల్, హూంగార్డ్స్, బ్యాంక్, సెక్యూరిటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురి పట్టణాభివృద్ధికి కృషి

**ప్రజాపక్షం/ధర్మపురి :** ధర్మపురి పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి రాజేష్ అన్నారు. గురువారం పట్టణంలోని ఐదవ వార్డులో సీసీ రోడ్డు మరియు డ్రైనేజీ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలోని 15 వార్డులలో అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించి పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని నాగలక్ష్మి తెలిపారు.. సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో పట్టణంలో మిగిలి ఉన్న అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసి ప్రజలకు అన్ని సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొన్సిలర్లు చీపిరిశెట్టి రాజేష్, వాంకుడోత్ విజయ బాబు,వార్డు ప్రజలు,తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా ఫేర్వెల్ డే

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఫేర్వెల్ డే కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా డీపీవో రేవంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డీపీవో రేవంత్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. అంతకుముందు విద్యార్థిని, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వరప్రసాద్, ఎస్ఐ జి.నవీన్ కుమార్, ఎంపీడీవో చిప్ప గణేష్, ఆధ్యాపకులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీలో గోల్‌మాల్



**ప్రజాపక్షం/శంకరపట్నం:** శంకరపట్నం మండలంలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీలో అధికార పార్టీ నాయకులు గోల్‌మాల్‌కు పాల్పడుతున్నారని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంట మహిపాల్ ఆరోపించారు. శంకరపట్నం మండలం కేశవపట్నంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. శంకరపట్నం మండలం గద్దపాక గ్రామానికి చెందిన యం.విజయలక్ష్మి ఖాతాలో ఇదే గ్రామంలో పనిచేస్తున్న సిఏ లక్ష్మి చెక్కు వేయించారని పేర్కొన్నారు. గత ఏడాది మార్చిలో చెక్కు వేయించి తిరిగి డబ్బులను సిఏ లక్ష్మి రూ.21,500 లను తమ ఫోన్‌పేకు తెప్పించుకున్నారని పేర్కొన్నారు. ఇటీవల విజిలెన్స్ అధికారుల విచారణ చేపట్టడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చిందన్నారు. మండలంలోని తాడికల్ కరీంపేట, గద్దపాక తదితర గ్రామాలలో చెక్కుల పంపిణీలో గోల్‌మాల్ జరిగిందని ఆరోపించారు. బాధ్యులపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గద్దపాక గ్రామానికి చెందిన సిఏ లక్ష్మి కి ఎక్కడి నుంచి ఈ చెక్కు వచ్చిందని మాజీ సర్పంచ్ గోపి విజయకుమార్‌రెడ్డి ఆరోపించారు. వెంటనే ఈ సంఘటనపై డిఆర్‌డిఓ చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో గద్దపాక సర్పంచ్ కొయ్యడ పరుశరాములు, మక్త సర్పంచ్ నీలవేణి మహేష్, మొలంగూర్ సర్పంచ్ పూదరి రాజు, మాజీ సర్పంచ్ రంజిత్‌రావు, నాయకులు మోర శ్రీనివాస్, గుర్రాల తిరుపతిరెడ్డి, నాంపల్లి శంకర్, వావిలాల రాజు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీకి 125 రోజులు గ్రామీణ భారత్‌కు మోదీ భరోసా



**ప్రజాపక్షం/ముస్తాబాద్ :** చిగురు వెంకన్న ముదిరాజ్ బీజేపీ ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు కొండాపూర్ గ్రామం పాత్రికే సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ కష్టజీవుల సంక్షేమమే లక్ష్యంగా గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుందనితెలిపారు. ఇకపై ఉపాధి హామీ పథకంలో పని దినాలు 100 రోజులు కాకుండా 125 రోజులకు పెంచడం జరిగిందని తెలిపారు. దీని వల్ల గ్రామీణ ప్రాంతాల్లోని పేద, కూలీ కుటుంబాలకు అదనపు ఉపాధి లభించి వారి ఆదాయం గణనీయంగా పెరుగుతుందని అన్నారు. అంతేకాకుండా, ఇప్పటివరకు ఉపాధి హామీ పనులు చేసిన తర్వాత కూలి డబ్బుల కోసం నెలల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉండేదని, కానీ మోదీ ప్రభుత్వం తీసుకున్న సరికొత్త నిర్ణయంతో ప్రతి వారం కూలి డబ్బులు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి జమ అవుతాయని:స్పష్టం చేశారు. ప్రజల కోసం నిజాయితీగా పనిచేసే ప్రభుత్వం ఉంటేనే ఇలాంటి ప్రజాహిత నిర్ణయాలు సాధ్యమవుతాయని అన్నారు. కాంగ్రెస్ పాలనలో హామీలే తప్ప అమలు కనిపించలేదని, కానీ మోదీ ప్రభుత్వం మాటలతో కాదు, పనులతోనే ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటోందనిస్పష్టం చేశారు.

## బండి సంజయ్ పదవికి రాజీనామా చేసి ప్రజాక్షేత్రంలో రావాలి



**ప్రజాపక్షం/కొత్తపల్లి:** కేంద్ర మంత్రి బండి సంజయ్ తన పదవికి రాజీనామా చేసి ప్రజాక్షేత్రంలోకి రావాలని మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. గురువారం జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. బిజెపి పార్టీ ప్రజలకు మాయమాటలు చెప్పి మేయర్ పీఠం దక్కించుకుందన్నారు. నగరాన్ని అభివృద్ధి చేసి శాంతియుతంగా ఉండేలా కృషి చేయాలని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నగరాన్ని అభివృద్ధి చేసిన విషయాన్ని ఘంటాపథంగా చెప్పగలమన్నారు. మేయర్, డిప్యూటీ మేయర్ పదవిని ఆశించిన గుగ్గిళ్లపు రమేష్ అసహనానికి గురై ఎమ్మెల్యే గంగులపై అనవసరపు విమర్శలు చేశారని దుయ్యబట్టారు. మద్యం మత్తులో ఉండి ఏం మాట్లాడుతున్నాడో తనకే తెలియడం లేదన్నారు. గుగ్గిళ్లపు రమేష్ అనే వ్యక్తి ప్రజలకు తెలిసాడంటే అది గంగుల కమలాకర్ పెట్టిన బిక్షేనన్నారు. ఇప్పుడు ఆయన నివసిస్తున్న ఇల్లు సైతం గంగుల కమలాకర్ కట్టించిందేనని ప్రజలకు తెలుసన్నారు. గుట్కా మాఫియా వ్యక్తి కాబట్టే మేయర్, డిప్యూటీ మేయర్ పదవి కట్టబెట్టలేదని గుర్తెరగాలన్నారు. పాలకవర్గం ఏర్పడి రెండు రోజులు కాకముందే విధ్వంసకరమా మాటలు మాట్లాడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడమేమిటని ప్రశ్నించారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణ మధు, నాయకులు చుక్క శ్రీనివాస్, ఆరె రవి, షౌకత్ అలీ, కులదీప్ వర్మ, మోహన్, చందు, సాయి, పర్వరాం, మహేందర్, దినేష్, అన్వేష్, విక్రమ్‌లున్నారు.

## కన్‌స్ట్రక్షన్ వర్కర్ యూనియన్ భవనానికి నిధులు కోరుతూ వినతి



**ప్రజాపక్షం/కొత్తపల్లి:** తెలంగాణ బిల్డింగ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్ యూనియన్ కొత్తపల్లి సంఘం భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ గురువారం సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. కాంగ్రెస్ పార్టీ కొత్తపల్లి పట్టణ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, చిలుక హనుమ తరెడ్డి, గున్నాల రమేష్, జేరిపోతుల వాసు ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. గత 14 సంవత్సరాలుగా రేకుల షెడ్డులోనే సంఘ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని, కార్మికుల అవసరాల దృష్ట్యా శాశ్వత సంఘ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిల్డింగ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్ యూనియన్ అధ్యక్షుడు ఆరెల్లి చంద్ర, కార్యదర్శి జేరిపోతుల అంజయ్య, ప్రధాన కార్యదర్శి కవ్వంపల్లి అజయ్, ఉపాధ్యక్షుడు కవ్వంపల్లి స్వామి పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/వీణవంక:** స్నేహితుని కుటుంబానికి తోటి మిత్రులు ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచారు. 2002–2003లో వీణవంక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శ్రీరాములపేట గ్రామానికి చెందిన కొల్లూరు రవి పదవ తరగతి చదివాడు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పూర్వ స్నేహితులు గురువారం గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.40,500 ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేసి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు స్నేహితులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సిఎం కప్ కబడ్డీ పోటీలకు గాయత్రి విద్యానికేతన్ విద్యార్థి

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** సోమవారం రోజున సుల్తానాబాద్ లొ నిర్వహించిన సీఎం కప్ 2025 జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో గాయత్రీ విద్యానికేతన్ విద్యార్థి బి. శ్రీ హర్ష ఉత్తమ ప్రతిభ చాటారు. ఈనెల 20 నుండి 24వరకు నారాయణ పేట లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పెద్దపెల్లి జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారు. ఈ ఎంపిక పట్ల గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ విద్యార్థులకు అభినందన తెలిపి,రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి పెద్దపల్లి జిల్లాకు పేరు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రజనీ దేవి ,ప్రిన్సిపాల్ విజయ్ మరియు వ్యాయామ ఉపాధ్యాయులు మంజుల సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## సిఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థి ఎంపిక...

**ప్రజాపక్షం/వీర్నపల్లి:** మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థి పిట్ల వినయ్ రాష్ట్రస్థాయి సిఎం కప్ పోటీలకు ఎంపిక అయినట్లు ప్రిన్సిపాల్ డా.అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 20 నుండి 24 వ తేది వరకు నల్గొండ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీల్లో వినయ్ పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పిడీ ప్రతాప్ కుమార్ మరియు వినయ్‌లకి ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## నేడు తాటిపెల్లిలో విద్యుత్ అంతరాయం

**ప్రజా పక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం తాటిపెల్లి 33/ 11 కేవి ఫీడర్ నందు చెట్ల కొమ్మలు తొలగించడంతో పాటు వివిధ మరమ్మత్తు పనులు జరుగుతున్నందున శుక్రవారం విద్యుత్ సరఫరా ఉదయం 09.00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు నిలిపి వేయనున్నట్లు ట్రాన్స్ ఏఈ దయానంద్ తెలిపారు.దీని వలన తాటిపల్లి ఉప కేంద్రం పరిధిలో తాటిపల్లి గ్రామ వ్యవసాయదారులకు గృహ వినియోగదారులకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఏఈ వివరించారు కావున వినియోగదారులు,రైతులు సహకరించాలని ఏ ఈ కోరారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/ధర్మపురి :** ధర్మపురి పట్టణంలో గురువారం చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఉదయం స్థానిక శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి రాజేష్,కౌన్సిలర్లు, హిందూవాహిని నాయకులు శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు.సాయంత్రం శివాజీ జయంతి సందర్భంగా ధర్మపురి పట్టణంలో ద్విచక్ర వాహన



ర్యాలీ శోభాయాత్ర నిర్వహించారు.శోభ యాత్ర ను మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి కొబ్బరి కాయ కొట్టి జెండా ఊపి ప్రారంభించారు. పట్టణంలోని ప్రధాన రహదారి గుండా అంబేద్కర్ చౌక్, వివేకానంద, పటేల్ విగ్రహం,గాంధీ చౌక్ ల మీదుగా శోభాయాత్ర నిర్వహించారు.అధిక సంఖ్యలో శివాజీ అభిమానులు,ప్రజలు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు గురువారం విశ్వహిందూ పరిషత్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాత బస్టాండ్ వద్ద గల హనుమాన్ ఆలయ వద్ద నుండి చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటంతో కూడిన ప్రత్యేక వాహనంతో గ్రామ కూడలిలో శోభయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ బద్దం గోపి హాజరై చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ శివాజీ మహారాజ్ యువతకు స్ఫూర్తిదాయక నాయకుడని, ఆయన చూపిన ధైర్యం, న్యాయపాలన ఆదర్శంగా నిలుస్తాయని, సమాజ సేవలో యువత ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ శోభాయాత్రలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

### మల్లాపూర్‌లో

**ప్రజాపక్షం/మల్లాపూర్:** హిందువుల ఆరాధ్య దైవంగా పూజించే చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను మండల వ్యాప్తంగా గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా మల్లాపూర్ మండల కేంద్రంలో బిజెపి,విశ్వహిందూ ,పరిషత్ బజరంగ్ ఆధ్వర్యంలో బైకులతో ర్యాలీ నిర్వహించి జయంతి వేడుకలను నిర్వహించారు.మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిచ్చి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి, బజరంగ్దళ్ విశ్వ హిందూ పరిషత్ నాయకులు,తదితరులున్నారు.

## లక్ష్మిదేవి జాతరలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/సారంగాపూర్:** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పోతారం గ్రామంలోని లక్ష్మిదేవి జాతరలో భాగంగా జగిత్యాల శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్ అమ్మవాని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సలీం, సర్పంచులు జ్యోతి శ్రీను, అశ్విని రమేష్, ఉప సర్పంచ్ లావణ్య శ్రీనివాస్, టెంపుల్ చైర్మన్ లచ్చన్న, మండల బిఆర్ఎస్ నాయకులు గుర్రాల రాజేందర్ రెడ్డి, సుధాకర్ రావు, రామారావు, శేఖర్ గౌడ్, స్వామి, నరసింహ రెడ్డి, సాయిలు తదితరులు ఉన్నారు.

## కరీంనగర్‌లో



**ప్రజాపక్షం/కరీంనగర్:** తిమ్మాపూర్ మండల జై భవాని వీర శివాజీ సేన ఆధ్వర్యంలో గురువారం హిందూ హృదయ సామ్రాట్, భరతమాత ముద్దుబిడ్డ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తిమ్మాపూర్ మండలం అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలోని జెండా గద్దె ప్రాంగణం వద్ద ఈ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శివాజీ సేన నేతలు మాట్లాడుతూ హైందవ ధర్మ స్థాపన కోసం అవిశ్రాంతంగా పోరాటం చేసిన యోధుడు, హిందుత్వమే నినాదంగా, స్వధర్మమే ప్రధానంగా భారతజాతిలో స్వాభిమానాన్ని నింపిన వీరుడు, భవాని మాత ఆజ్ఞతో భారత జాతిని ముష్కరుల నుండి రక్షించిన ధీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు. చత్రపతి శివరాజ్ మహారాజ్ జయంతి సందర్భంగా హిందూ బంధువులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమానంతరం తిమ్మాపూర్ మండల జై భవాని వీర శివాజీ సేన, ఫ్రీడమ్ ఫైటర్స్ స్ఫూర్తి స్థల్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా చిందం నరసయ్య, అధ్యక్షులుగా కొత్తూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కన్నం సాయి కృష్ణ, ఉపాధ్యక్షులుగా కొట్టాల శ్రీనివాస్, కాడర్ల శ్రీనివాస్ , కురుక్కల స్వామి, కార్యదర్శులుగా చిందం అంజి, జంగపల్లి వినయ్, బుట్టి వెంకటేష్, ఎలుక మురళి, కోశాధికారిగా వంగల మధు, సంయుక్త కార్యదర్శులుగా వకులభరణం శ్రీధర్, దామోదరాచారి, దురిశెట్టి మురళి, నేదునూరప్రదీప్, ప్రచార కార్యదర్శిగా గర్షకుర్తి ప్రదీప్ లతోపాటు ముఖ్య సలహాదారులుగా బొంతల కళ్యాణ్ చంద్ర, కురుక్కల స్వామి, వంగల మధు , దామోదరాచారి, బూట్ల కర్ణాకర్, వెంకటరమణ బొంతల కళ్యాణ్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** మరాఠీ మహారాజ్ చత్రపతి శివాజీ 396వ జయంతి సందర్భంగా జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లోని రాఘువపట్నం గ్రామంలో గురువారం చత్రపతి శివాజీ హిందూ యువసేన ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ హిందూ ధర్మ రక్షకుడిగా అపార ధైర్య సాహసాలకు ప్రతీకగా నిలిచిన శివాజీ మహారాజ్ దేశభక్తి మన అందరికీ ఆదర్శమని ,ఆయనే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని యువత శివాజీ జీవితం నుంచి స్ఫూర్తి పొంది సమాజ సేవలో ముందుండాలని అన్నారు.కార్యక్రమంలో భాగంగా గ్రామంలో చత్రపతి శివాజీ విగ్రహం నిర్మించేందుకు భూమి పూజ చేశారు. ఇందులో భాగంగా గ్రామంలో శివాజీ విగ్రహం నిర్మించేందుకు గ్రామ ప్రజా ప్రతినిధులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి మధుకర్ రెడ్డి 50వేల రూపాయలు, శ్రీపాతుల గంగారాం లక్ష రూపాయలు విగ్రహ నిర్మాణానికి విరాళంగా ఇస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు కాసారపు భవాని, కోలకాని జలందర్, ఉపసర్పంచ్లు శిరవేణి రవి, ఓరుగంటి మనీసాయి,వార్డు సభ్యులు శ్రీపాతుల శంకరయ్య, కాళ్ళ చందు, మాజీ సర్పంచులు రాగం శంకరయ్య,కాసారపు అరవింద్ గౌడ్,బుర్ర తిరుపతి గౌడ్, మాజీ ఎంపిటిసి బుర్ర రాజేందర్ గౌడ్,మాజీ ఉపసర్పంచ్ వోడ్నాల అంజయ్య, సింగిరెడ్డి మోహన్ రెడ్డి ,అనసూరి చరణ్, కాసాని గంగాధర్, కాసరపు ప్రవీణ్ గౌడ్,బుర్ర శ్రీను, బుర్ర మొండయ్య,చిట్యాల సాగర్,కడారి రమేష్,మెరుగు రవి,రాఘవరెడ్డి, చిట్యాల శ్రీకాంత్,వెలుమల సంజీవరెడ్డి,కొలకాని అశోక్ ,జీవన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్‌లో



**ప్రజాపక్షం/రాయికల్ :** మహారాష్ట్ర గర్వ కారణమైన మహావీరుడు హైందవ స్వరాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ 396 వ జయంతిని గురువారం సంఘమిత్ర యూత్ ఆధ్వర్యంలో రాయికల్ పట్టణంలో ఘనంగా నిర్వహించినారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు నూతన రాయికల్ మున్సిపల్ చైర్పర్సన్ కటకం రవీందర్, వైస్ చైర్పర్సన్ తరగ సౌజన్య శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ ధైర్యం,దూరదృష్టి పరిపాలన నైపుణ్యంలో భారత చరిత్రలో చిరస్మరణీయ స్థానం సంపాదించారని శివాజీ చూపిన మార్గం కేవలం చరిత్రకే పరిమితం కాకుండా ఆయన ఆదర్శాలను మన జీవితాల్లో అమలు చేస్తే సమాజం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘమిత్ర యూత్ రాయికల్ అధ్యక్షుడు జిల్లాల సుధాకర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి జిల్లాల సూర్యం రెడ్డి ,కోశాధికారి పాలడుగు అనిల్ రెడ్డి, శివాజీ, రైతు గోనె రెడ్డి సంఘం అధ్యక్షుడు కుంభాల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జిల్లాల పెద్ద మల్లారెడ్డి ,కోశాధికారి కోశాధికారి కడపటి రాజేందర్ రెడ్డి,ఎద్దండి భూమారెడ్డి, పడిగల రవీందర్రెడ్డి, ఎద్దండి లింగారెడ్డి, కొయ్యడి మహిపాల్ రెడ్డి, దమ్మ గంగారెడ్డి, జిల్లాల రాజారెడ్డి,బోడుగా మోహన్ రెడ్డి లు సంఘమిత్ర యూత్ మరియు శివాజీ రెడ్డి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ విగ్రహానికి శంకుస్థాపన



**ప్రజాపక్షం/రామడుగు:** చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలలో భాగంగా మండలంలోని తిరుమలాపూర్ గ్రామంలో సర్పంచ్ మోడీ రవీందర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రవీందర్ మాట్లాడుతూ, హిందూ వాహిని కోసం తన ప్రాణాలను త్రునప్రాయంగా వదిలేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. వచ్చే జయంతి గ్రామంలో చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని వెంటనే అక్కడ భూమీపూజ కార్యక్రమం చేపట్టారు.

### ఎల్లారెడ్డిపేటలో

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** మండలంలోని రాజన్నపేట గ్రామంలో చత్రపతి శివాజిమహరాజ్ జయంతి సందర్భంగా విగ్రహాన్నిప్రతిష్టించారు.గురువారం బీజేపి, హిందుసమాజ నిర్మాణ కార్యకర్తలందరు కలిసిపెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ విగ్రహానికి పూలమాలలు వేశారు. మహిళల పట్ల అకుంటిత గౌరవం కలిగిన వ్యక్తి,మరాఠా సామ్రాజ్య స్థాపకుడు భరతమాత ముద్దుబిడ్డగా కొనియాడారు. కార్యక్రమంలో సిరిసిల్లా జిల్లా కార్యదర్శి బీజేపి పొన్నాల తిరుపతి రెడ్డి, రాజన్నపేట ఉపసర్పంచ్ ఉడుగుల యాదగిరి,సింగరవేణి కృష్ణహరి, నందినరేష్, చందుపట్ల లక్ష్మారెడ్డి, రంజిత్, కిరణ్, రాజు, బాలకృష్ణ గ్రామస్థులు పాల్గొన్నారు.

## శివాజీ ఆదర్శంతో యువత ముందుకు సాగాల

**ప్రజాపక్షం/ముత్తారం :** ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలని ముత్తారం మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు అన్నారు.చత్రపతి శివాజీ 396 జయంతి సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్ ఆవరణలో భజరంగ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో ఆయన పాల్గొని చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 30 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో బజరంగ్దళ్ సభ్యులు కోటగిరి అంజి ప్రసాద్,అనంతుల రజనీకాంత్,ఉప్పుల అనిల్ తేజ, యువత శ్రీకాంత్,దేవేందర్,శ్రీధర్, హరీష్ రావు,అలువోజు రాకేష్, పెద్దలు గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## వాల్యూ ఎడ్యుకేషన్ కాంటెస్ట్‌లో విద్యార్థి ప్రతిభ

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** సిరిసిల్ల పట్టణ కేంద్రం లోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థి ఎన్. నితీష్ రావు ఇస్కాన్ నిర్వహించిన జిల్లాస్థాయి వాల్యూ ఎడ్యుకేషన్ కాంటెస్ట్ లో మొదటి స్థానం సంపాదించిన నితీష్ రావు ప్రతిభను అభినందిస్తూ సిరిసిల్ల మున్సిపల్ చైర్మన్ జిందం కళ చక్రవాణి, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, డి.ఎస్.పి నాగేంద్ర చారి చేతుల మీదుగా విద్యార్థికి సైకిల్ ను బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని పాఠశాల కరస్పాండెంట్ పల్లె రాజు రెడ్డి అభినందించి మాట్లాడారు. విద్యార్థులు విద్యతో పాటు నైతిక విలువలను ఆచరించాలని సూచించారు.

## వెంకటేశ్వర కల్యాణం కార్యక్రమానికి హజరైన మాజీ చైర్‌పర్సన్

**ప్రజాపక్షం/సారంగాపూర్ :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం లచ్చక్కపేట గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణంలో మాజీ జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తేలు రాజు, మాజీ ప్యాక్స్ చైర్మన్ సాగి సత్యం రావు, సర్పంచ్ రమ్య భాస్కర్, మహేష్, మాజీ సర్పంచ్ రమణారావు, నాయకులు ఎండబెట్ల ప్రసాద్, సుమన్, రంజిత్, సాంబారి గంగాధర్, నరేష్, జలంధర్, గ్రామస్తులు, మహిళలు భక్తులు పాల్గొన్నారు.

# టిఎంసి కుటుంబానికి పరిహారం చెక్కు

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ కింద టౌన్ మిషన్ కో ఆర్డినేటర్(టీఎంసీ) చంటి రాజమణి మరణించగా, బాధిత కుటుంబానికి స్రీ నిధి క్రెడిట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ నుంచి మంజూరైన పరిహారం చెక్కును ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం అందజేశారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ కింద టౌన్ మిషన్ కో ఆర్డినేటర్(టీఎంసీ) చంటి రాజమణి సిరిసిల్ల మున్సిపల్ లో పని చేశారు. అక్టోబర్ 2024లో మరణించారు. దీంతో స్రీ నిధి క్రెడిట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ నుంచి రూ.1,50,000 విలువైన పరిహారం చెక్కు మంజూరు కాగా, రాజమణి కుటుంబ సభ్యులకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఏఓ మీర్జా ఫసహత్ అలీ బేగ్, స్రీ నిధి రీజినల్ మేనేజర్ భూకైలాస్ తదితరులు ఉన్నారు.



## బిజెపిలో చేరిన 10వ డివిజన్ కార్పొరేటర్

ప్రజాపక్షం/కరీంనగర్: కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 10వ డివిజన్ ఇండిపెండెంట్ కార్పొరేటర్ సొగాని కొమురయ్య గురువారం హైదరాబాదులో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు, కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కప్ రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌కు గంగాధర మండల విద్యార్థుల ఎంపిక

ప్రజాపక్షం/గంగాధరః గంగాధర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విధ్యార్థి మంచికట్ల నంద కిషోర్, 9వ తరగతి విధ్యార్థి మాలె కళ్యాణ్ రాష్ట్రస్థాయి 2వ ఎడిషన్ సిఎం కప్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బాబు శ్రీనివాస్ తెలిపారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆద్వర్యంలో నిర్వహించే హైదరాబాదులోని గచ్చిబౌలి స్టేడియంలో ఈ నెల 20 నుంచి 22వ తేదీ వరకు జరిగే తెలంగాణ సిఎం కప్ వాలీబాల్ చాంపియన్‌షిప్‌లో నందకిషోర్, నల్గొండలో ఈ నెల 20 నుంచి 22 వరకు జరిగే తెలంగాణ రాష్ట్రస్థాయి ఖోఖో చాంపియన్ షిప్ పోటీలో కళ్యాణ్ పాల్గొంటారని ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులను గ్రామ సర్పంచ్ పడాల భాగ్యలక్ష్మి రాజన్న, ఉపసర్పంచ్ గాలిపల్లి శ్రీనివాస్, ఎంపిడివో దమ్మని రాము, మండల విద్యాధికారి ఏనుగు ప్రభాకర్ రావు, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రఘురాం, ఉపాధ్యాయులు, విధ్యార్థులు అభినందించారు.

## ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

ప్రజాపక్షం/గంగాధరః గంగాధర మండల కేంద్రంలో మరాఠీ మహారాజ్ ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను యువ నాయకుడు పెరుక శ్రావణ్ కుమార్ ఆద్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్బంగా శివాజీ మహరాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సంధర్బంగా నాయకులు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ నిజమైన హిందూ నాయకుడని, హిందూ ధర్మ రక్షణ కోసం , స్వరాజ్య స్థాపన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు. అన్ని కులాల, వృత్తుల ఆత్మగౌరవాన్ని, బానిసత్వాన్ని పోగొట్టడానికి విదేశీయులపై దండయాత్ర చేసిన మహనీయుడని శివాజీని కొనియాడారు. మరాఠీ మహరాజ్ ఛత్రపతి శివాజీ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని కొనసాగించాలని కోరారు. వేముల భాస్కర్, ఉపసర్పంచ్, వార్డు మెంబర్లు, మాజీ సర్పంచులు, అన్ని పార్టీల నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## పిల్లలు, గర్భిణిలకు కీలక సేవలు అందిస్తున్న అంగన్వాడీలు



ప్రజాపక్షం/కరీంనగర్: అంగన్వాడి సేవలు నేడు సమాజానికి కీలకంగా మారాయని, బాల బాలికలకు, గర్భవతులకు పుష్టికరమైన ఆహారము అందించాలనే ఉద్దేశంతో భారత ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల వ్యవస్థను ప్రవేశపెట్టిందని కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. గురువారం కోతి రాంపూర్ పరిధిలో గల అంగన్వాడీల కేంద్రాల ఐసిడిఎస్ కరీంనగర్ అర్బన్ ప్రాజెక్ట్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, ఆరు సంవత్సరాల లోపు పిల్లలు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, పౌష్టికాహారం, ముందస్తు విద్య, ఆరోగ్య తనిఖీలు, టీకాలు వంటి ఎన్నో ముఖ్యమైన సేవలు అంగన్వాడీల ద్వారానే అందుతున్నాయన్నారు. ఈ సేవలు అందించడంలో అంగన్వాడి టీచర్లు కీలక భూమిక పోషిస్తున్నారని తెలిపారు. గర్భిణీలు బాలింతలకు అవసరమైన పోషకాహారం తో పాటు పిల్లల పెరుగుదల, ఆరోగ్య పటిష్టత కోసం అందించే బాలామృతం, కోడిగుడ్లు ను సక్రమంగా అందించాల్సిన బాధ్యత అంగన్వాడీ టీచర్లపై ఉందన్నారు. ఎందుకంటే పిల్లల తల్లుల అభివృద్ధి ఎదుగుదల అంగన్వాడి టీచర్ల పనితీరుపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా పేదవారి పిల్లలు, పేద మహిళలకు అంగన్వాడీ పరిధిలో మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మాసం గణేష్, పడిశెట్టి వసంత లక్ష్మి భూమయ్య, డిడబ్ల్యు ఆఫీసర్ సరస్వతి, సిడిపిఓ ఆఫీసర్ సబితలతో పాటు ఐసిడిసిఎస్ సూపర్వైజర్స్, స్టాఫ్, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సిఎం కప్ పోటీలకు మానేరు విద్యార్థులు



ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్ః హైదరాబాద్, మెదక్ జిల్లాలో ఈ నెల 20 నుంచి 22 వరకు జరగనున్న రాష్ట్రస్థాయి సిఎం కప్ సెకండ్ ఎడిషన్ స్విమ్మింగ్, ఉషూ, రెజ్లింగ్, సాఫ్ట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలకు కరీంనగర్‌లోని మానేరు విద్యాసంస్థలకు చెందిన విధ్యార్థులు ఎంపికైనట్లు విద్యాసంస్థల వ్యాయామ ఉపాధ్యాయులు సిలివేరి మహేందర్ తెలిపారు. ఇటీవల జరిగిన జిల్లా స్థాయి పోటీలలో అద్వితీయంగా రాణించిన పాఠశాలకు చెందిన 9 మంది విధ్యార్థులు రాష్ట్ర పోటీలకు ఆయా క్రీడల్లో ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విధ్యార్థులను మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి అభినందించారు. విధ్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించి పతకాలు సాధించి జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. భవిష్యత్తులో క్రీడల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. విధ్యార్థులను విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతారెడ్డితో పాటు ప్రిన్సిపల్ జి.సరితరెడ్డి, పిఇటిలు మహేందర్, తిరుపతి, స్వామి, జహీదా, ఉపాధ్యాయులు, విధ్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు.

## మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటను రైతులు పండించాలి



ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ : జగిత్యాల అర్బన్ మండలం అంబారిపేట రైతు వేదిక వద్ద వ్యవసాయ యాంత్రీకరణ పథకం 202526 కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గానికి చెందిన 60 మంది రైతులకు,10 మంది రైతులకు రాయితీ పై వ్యవసాయ పనిముట్లు, యంత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని రైతులకు యంత్రాలను గురువారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పంపిణీ చేశారు.అనంతరం జగిత్యాల అర్బన్ మండలం వార్డు సభ్యులు 5 రోజుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ వార్డు సభ్యులకు దిశానిర్దేశం చేశారు.ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గంలో 60 మంది రైతులకు సబ్సిడీ యంత్రాలు పంపిణీ చేస్తున్నామని, రైతులు అత్యాధునిక పరికరాలు ఉపయోగించి మంచి దిగుబడులు సాధించాలని, రైతులు నూతన సాంకేతికతను అందిపుచ్చుకున్నప్పుడే తక్కువ ఖర్చుతో అధిక ఆదాయం పొందుతారని,ఒకే రకమైన పంటలను సాగు చేయకుండా పంట మార్పిడి చేయటం ద్వారా లాభాలు పొందడానికి అవకాశం ఉందని ఎమ్మెల్యే అన్నారు.కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల మొక్క జొన్న పంట పై ఒక్కో క్వింటాల్ పై 600 రూపాయలు ప్రభుత్వానికి నష్టం వస్తుందని, భారత దేశంలో సన్న వడ్లుకు బోనస్ ఇచ్చే రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని సన్న వడ్లకు బోనస్ వల్ల రైతులకు, బీద మధ్య తరగతి ప్రజలకు ఉపయోగమని ఎమ్మెల్యే అన్నారు.ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీతో రైతులు సన్న వడ్ల సాగును అధికంగా చేస్తున్నారని,దొడ్డు రకం పండించిన తినే వారు కరువయ్యారని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. దేశం ధర్మంతో పాటు దేశ ఆర్థిక వ్యవస్థ పై యువత ఆలోచన చేయాలి అని ఎమ్మెల్యే అన్నారు. నేడు ప్రపంచంలో రూపాయి విలువ పడిపోతుందని, మార్కెట్ లో డిమాండ్ ఉన్న పంట వైపు రైతులు ఆలోచన చేయాలని,రైతులు పక్క ఊరితో కాకుండా ప్రపంచంతో పోటీ పడాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, ఎంపీడీవో విజయ లక్ష్మి ,ఎంపీఓ వాసవి, ఉప సర్పంచ్ గంగాధర్, నాయకులు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల పట్టణ అభివృద్ధికి కృషి

ప్రజాపక్షం/జగిత్యాల : జగిత్యాల పట్టణ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని కృష్ణా నగర్‌లో ఉన్న సాయిబాబ ఆలయంలో గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ వాణి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నూతన చైర్ పర్సన్ దంపతులను, కౌన్సిలర్లను షాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బొలుసాని శ్రీనివాస్, వేముల శ్రీనివాస్, చీటి లక్ష్మి నారాయణ, కొక్కు అనిత గంగాధర్ తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ పాలకవర్గం పదవీ బాధ్యతల స్వీకరణ

ప్రజాపక్షం/చొప్పదండిః చొప్పదండి మున్సిపల్ పాలకవర్గం గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. మున్సిపల్ కమిషనర్ టి.మనోహర్ ఆద్వర్యంలో చైర్‌పర్సన్‌గా ఒకటో వార్డు సభ్యురాలు వడ్లూరి సరిత, వైస్ చైర్‌పర్సన్‌గా 14వ వార్డు సభ్యురాలు పెరుమాండ్ల మానస, నూతన కౌన్సిలర్లు పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సంధర్బంగా మున్సిపల్ అధికారులు పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు. కాగా చైర్‌పర్సన్ సరిత, వైస్ చైర్‌పర్సన్ మానస, పాలకవర్గ సభ్యులు మున్సిపల్ అధికారులతో పాటు పాత్రికేయులను సైతం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ డి.ప్రశాంత్ కుమార్, సీనియర్ అకౌంటెంట్ ఎం.నరేందర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎం కప్‌లో ఆర్నకొండ జెడ్‌పి విద్యార్థుల ఎంపిక

ప్రజాపక్షం/చొప్పదండిః తెలంగాణలో నిర్వహిస్తున్న సీఎం కప్‌లో ఆర్నకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విధ్యార్థులు వివిధ క్రీడారంగాలలో ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ దీక్షితులు తెలిపారు. సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలు ఈ నెల 20 నుంచి 23 వరకు హైదరాబాదులోని గచ్చిబౌలిలో జరగనున్నాయని పేర్కొన్నారు. ఈ పోటీలలో హాకీ నుంచి వడ్లూరి హరిత, అనుగుల అక్షిత, ఎరుగుల్ల కీర్తి, జక్కుల స్పందన పాల్గొంటుండగా ఫుట్‌బాల్‌లో సాయిచరణ్, ప్రణయ్‌లు పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ సంధర్బంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు వారిని అభినందించారు.

## పెండింగ్ బిల్లులు ఇప్పించాలని ఎంపిడివోకు వినతి

ప్రజాపక్షం/గంగాధరః తమ హయాంలో చేపట్టిన గ్రామ అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెంకించాలని గంగాధర మండలంలోని మాజీ సర్పంచులు ఎంపిడివో దమ్మని రాముకు గురువారం వినతి పత్రం అందజేశారు. 2019 నుంచి 2024 వరకు మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు ప్రభుత్వం నిర్దేశించిన పనులు చేశామని, అప్పుడు గ్రామ పంచాయతీలలో నిధులు లేకపోవడంతో చేసిన పనులకు బిల్లులు తీసుకోలేకపోయామని, అప్పులు చేసి పనులు చేయడంతో వడ్డీల భారం పెరిగిపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు గ్రామ పంచాయతీలలో నిధులు జమకావడంతో తమకు రావాల్సిన పెండింగ్ బిల్లులు ఇప్పించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మేచినేని నవీన్ రావు, శ్రీమల్ల మేఘరాజు, జోగు లక్ష్మి రాజం, వడ్లూరి ఆదిమల్లు, దామోదర్ శ్రీనివాస్, కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో మేయర్ శ్రీనివాస్‌కు సన్మానం

ప్రజాపక్షం/కరీంనగర్: తీగలగుట్టపల్లి ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో మేయర్ కొలగాని శ్రీనివాస్ ను, మూడవ డివిజన్ కార్పొరేటర్ సాదినేని లావణ్య మునిందర్ లను గురువారం సన్మానించారు.నూతనంగా ఎన్నికైన మేయర్ శ్రీనివాస్ కు, కార్పొరేటర్ లావణ్య కు పూల బొకే అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తీగలగుట్ట పల్లి ఉపాధ్యాయ బృందం సభ్యులు కానిగంటి రాజమౌళి, రాజన్న, నరేందర్, సుధాకర్ రావు, అశోక్ రాజు, అశోక్ రెడ్డి, కృష్ణమూర్తి, ముల్కల కుమార్, శ్రీనివాస్, తిరుపతి, ప్రభాకర్, రామచంద్రం, వి.రఘునందన్, వెంకటేశ్వర్లు, రవీందర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు.

**ప్రజాపక్షం/సోనాల/బోథ్ :** బోథ్ మండలం కేంద్రంలో సోనాల మండల కేంద్రంలో మహోన్నత వీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ విగ్రహానికి పాలాభిషేకం చేసి,పూలమాల వేసి ఘనంగా నివాళ్లు సమర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ చూపిన ధైర్యం,నాయకత్వం,ధర్మ పరిరక్షణ మార్గాన్ని స్మరించుకున్నారు.మహారాజ్ వీరత్వం,స్వాభిమాన భావం,ప్రజల కోసం చేసిన త్యాగాలు యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.శివాజీ మహారాజ్ ఆశయాలు ప్రతి తరానికి మార్గదర్శకమని,ధర్మం కోసం నిలబడే ధైర్యం ప్రతి ఒక్కరిలో ఉండాలని తెలియజేశారు.కార్యక్రమంలో అరె మరాఠీ నాయకులు,గ్రామ పెద్దలు,వారితో పాటు సుభాష్, సూర్య, కోతల్కర్ శంకర్,హరీష్, పరమేశ్వర్, తుల సదానందం, గ్రామయువత,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పేదల జీవితాల్లో వెలుగులు



**ప్రజాపక్షం/బాల్కొండ :** మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు మేక నాగేష్ ఆహ్వానం మేరకు నూతన గృహప్రవేశ కార్యక్రమానికి మానాల మోహన్‌రెడ్డి, కొత్తింటి ముత్యంరెడ్డి హాజరై మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా పేదల జీవితాల్లో వెలుగులు నింపే ఈ తరహా కార్యక్రమాలు మరిన్ని జరగాలని ఆకాంక్షిస్తున్నాం. మేక నాగేష్‌కు నూతన గృహంలో సుఖసంతోషాలతో జీవించాలన్నారు.

## విద్యార్థులకు షూ పంపిణీ



**ప్రజాపక్షం/నిజాంసాగర్ :** జుక్కల్ మండలంలోని కౌలాస్ గ్రామంలో గల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు జుక్కల్ ఎమ్మెల్యే సతీమణి తోట అర్చన లక్ష్మీ కాంతారావు షూ వితరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు స్వయంగా తానే విద్యార్థిని షూ తొడిగి అందరి హృదయాలను దోచుకున్నారు. ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లల అవసరాలను గుర్తించి వారికి సహాయం చేయడం ప్రతీ ఒక్కరి భాద్యత అన్నారు. ప్రభుత్వం విద్యతో పాటు పిల్లల మౌళిక అవసరాలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని ఎమ్మెల్యే తెలిపారు. పిల్లల ముఖాల్లో చిరునవ్వులు చూసి స్థానికులు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# నావికా దళంలో అగ్నివీర్ ఉద్యోగాలకు దరఖాస్తులు



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** దేశసేవ చేయాలనుకునే యువతకు భారత నావికా దళంలో చేరేందుకు అగ్నివీర్ నియామకాలు మంచి అవకాశమని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అగ్నివీర్ వాయు ఓపెన్ రిక్రూట్మెంట్ ర్యాలీ2026 కింద, పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైందన్నారు.కావున అర్హులైన యువత ఎటువంటి ఆన్ లైన్ దరఖాస్తుల చేసుకోకుండానే,నేరుగా ఈ రిక్యూట్మెంట్ ర్యాలీలో పాల్గొనవచ్చు అని అన్నారు. ఈ రిక్రూట్మెంట్ ర్యాలీలో పాల్గొనే వారు,అన్ని ధృవీకరణ, విద్యార్హత పత్రాల ఒరిజినల్ కాపీలతో పాటు, ఆరు సెట్ల జిరాక్స్ కాపీలు, పది పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు వెంట తీసుకెళ్లాలి అని సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరులో గల ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో మహిళా అ భ్యర్థులకు మార్చి తొమ్మిదో తేదీన, అలాగే.. పదిహేనో తేదీన పురుష అభ్యర్థులకు ఎంపిక నిర్వహిస్తారు అని వివరించారు. అర్హతలు, మరిన్ని స్పష్టమైన వివరాలకై అధికారిక వైబ్‌సైట్ (https://agnipathpayu.cdac.in)ను సందర్శించాలని సూచించారు. ఈ అవకాశాన్ని జిల్లా యువత సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు ప్రకటించాలి

## ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి



**ప్రజాపక్షం/సారంగాపూర్ :** మహారాష్ట్రలో లాగే తెలంగాణ రాష్ట్రంలోనూ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం బందును ప్రకటించాలని బీజేఎల్పీ నేత,ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు.గురువారం మండలంలోని చించోలి ఎమ్,బీరవెల్లి,ఆలూరు గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ విగ్రహాలను ఆవిష్కరించారు.అలాగే బి.ఓ భవానాలు,వర్క్ షెడ్,కామన్ కమ్యూనితటీ షెడ్లకు భూమి పూజ చేశారు.ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ చూపిన ధైర్య సాహసాలు,జాతి ఐక్యత కోసం గెరిల్లా పోరాటం,స్వాతంత్ర్య హైందవ స్థాపనే లక్ష్యంగా చేసిన కృషి మరువలేనిది అన్నారు.అలాంటి మహనీయుని కిఇ నివాళులు అర్పించాలంటే రాష్ట్ర ప్రభుత్వం జయంతి రోజున సెలవు ప్రకటించాలని కోరారు.అనంతరం చించోలి ఎం గ్రామంలోని మల్లన్న జాతర సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో పార్టీ మండల అధ్యక్షుడు కాల్వ నరేష్,శ్రీకాంత్ రెడ్డి,ఆయా గ్రామా సర్పంచులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.మండల కేంద్రంలో..ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని ప్రముఖ పారిశ్రామికవేత్త అల్లోల మురళీదర్ రెడ్డి సొంత నిధులతో మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి సర్పంచ్ కునేరు భూమన్నతో కలిసి హిందూ వాహిని ఆధ్వర్యంలో శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు.గుస్సాడీ నృత్యంతో పాటు విద్యార్థులు,కళాకారులు సాంస్కృతిక కార్యక్రమాలతో మార్మోగించారు.అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి అల్పాహారం అందించారు.

# నిర్మల్ ముట్టడికి ఆదివాసీ, దళిత సంఘాల పిలుపు

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లా బోరిగాం సర్పంచ్ కోరేపల్లి మల్లికార్జున్ (అర్జున్) రెడ్డిని ఈ నెల 21వ తేదీ లోపు అరెస్ట్ చేయకుంటే,అంబేద్కర్ సంఘం,ఆదివాసీ ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడు దెబ్బ) ఆధ్వర్యంలో జిల్లా డీఎస్పీ కార్యాలయానిన ముట్టడిస్తామని నేతలు హెచ్చరించారు.ఆదివాసీ మహిళపై దాడి చేసిన ఘటనలో నిందితుడిని అరెస్ట్ చేయడంలో జిల్లా పోలీస్ యంత్రాంగం పూర్తిగా విపలమైందని ఆదివాసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకగారి భూమయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు జాన్ సత్య,అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు రంజిత్ మండిపడ్డారు.లక్ష్మణ్‌చాందకు చెందిన అర్జున్ రెడ్డిపై ఇప్పటికే లక్ష్మణ్‌చాంద పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నెం.182/2025 కింద బిఎన్ఎస్,ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం వంటి కఠినమైన సెక్షన్లతో కేసు నమోదైంది.అయినప్పటికీ,హైకోర్టులో కేసు ఉందన్న సాకుతో పోలీసులు నిందితుడిని రిమాండ్‌కు పంపడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని,కేసును నీరుగారుస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఘటనతో పాటు,నిర్మల్ డీఎస్పీ కార్యాలయంపై దాడి చేసి నిందితుడిని తప్పించేందుకు ప్రయత్నించిన ఘటనపై కూడా నిర్మల్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్.ఐ.ఆర్ నెం.29/2026 కింద అదనపు కేసులు నమోదయ్యాయి.ఇన్ని తీవ్రమైన




నేరాలకు పాల్పడిన వ్యక్తిని ఇప్పటికీ అరెస్ట్ చేయకపోవడం వల్ల పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో అనుమానాలు నెలకొంటున్నాయని గోడం గణేష్ పేర్కొన్నారు.ఈ విషయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి తక్షణమే స్పందించి నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.నిందితుడిని వెంటనే అరెస్ట్ చేసి పోలీస్ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగించాలని,లేనిపోక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకపోడ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అర్జున్ లింగన్న,తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు శాకి లక్ష్మణ్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సుంచు శ్రీనివాస్,జిల్లా నాయకులు మంద మల్లేష్,సూరప్ సాయన్న, భీమన్న, ఇతర నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైభవంగా కుర్నాపల్లి ఉమా మహేశ్వరుని రథోత్సవం

**అంగరంగ ప్రజాపక్షం/ఎడపల్లి:** ఎడపల్లి మండలంలోని కుర్నాపల్లి గ్రామంలో గల ఉమా మహేశ్వర ఆలయంలో మహా శివరాత్రి నుంచి కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు నేటితో ముగియనున్నాయి. ఈ మేరకు గురువారం రథోత్సవ కార్యక్రమం ఆలయ నిర్వహకులు, గ్రామస్తులు కలిసి అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా ఘనంగా నిర్వహించారు. స్వామి వారిని పల్లకితో ఉంచి పల్లకి సేవ నిర్వహించారు. భక్తులు పోటీపడి రథాన్ని లాగారు. ఆలయ అర్చకులు, ఆలయ ఛైర్మన్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఉదయం నుంచి వివిధ గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారన్నారు. నేటితో ఉత్సవాలు ముగియనున్న నేపథ్యంలో నేడు చక్రతీర్థం, జాతర కొనసాగనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ సురేందర్ రెడ్డి, సర్పంచ్ సాయిలు, మాజీ సర్పంచ్ సావిత్రి రవీందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు రాంరెడ్డి, అనిత సాయిలు, మాజీ ఉప సర్పంచ్ మహేష్ గౌడ్, నాయకులు రవీందర్ గౌడ్, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

# సొంతగూటికి మాజీ జెడ్పిటిసి



**ప్రజాపక్షం/నేరడిగొండ :** రాళ్ల దాడి కేసులో అరెస్టయి జైలు పాలైన చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ని పరామర్శించడానికి అదిలాబాద్ జిల్లా జైలుకి బుధవారం హరీష్ రావు,ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్,జీవన్‌రెడ్డి,లు వచ్చిన సందర్భంగా నేరడిగొండ లో బిఆర్ఎస్ శ్రేణులతో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు అనంతరం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల మాజీ జెడ్పిటిసి గడ్డం భీమ్ రెడ్డి,బిజెపి పార్టీకి రాజీనామా చేసి తిరిగి స్వపక్షంలో చేరారు.విద్యార్థి దశలో కమ్యూనిస్టు విద్యార్థి నాయకుడిగా తన రాజకీయ ఓనమాలు నేర్చుకొని కుమారి గ్రామ విద్యా కమిటీ,పిఎసిఎస్ చైర్మన్ గ మండల జెడ్పిటిసిగా,అగ్రికల్చర్ స్టాండింగ్ కమిటీ,రైతు సమన్వయ మండల అధ్యక్షుడిగా,పలు పదవులు నిర్వహించి మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ తనదైన ప్రత్యేకతను పొందారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ పార్టీలో చేరిన ఆ పార్టీలో ఉన్న సంస్థ గత నిర్మాణ లోపం తనకు నచ్చలేదని వ్యక్తిగతంగా తనకు ఎవరి మీద ద్వేషం లేదని బిజెపి పార్టీ తెలంగాణలో ఇటు అధికార పార్టీ పాత్ర పోషించడం లేదని అలాగే ప్రతిపక్ష పాత్ర నిర్వహించడం లేదని దీనివల్ల కింది స్థాయి క్యాడర్లో నివ్వేదం నెలకొందని ఇది భవ్యము కాదని భావించి తిరిగి తాను హరీష్ రావు,సమక్షంలో బిఆర్ఎస్ లో చేరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శివారెడ్డి,మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్,జహీర్,పండరి,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు..



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలవ్యాప్తంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను విగ్రహాలకు,చిత్రపటాలకు మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు అధికారులు నాయకులు,యువకులు ఘనంగా నివాళులు అర్పించారు.అలాగే రాజుర గ్రామంలో విశ్వహిందూ పరిషత్ యూత్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ నూతన విగ్రహం పెట్టేందుకు గ్రామ సర్పంచ్ శ్యామల ముత్తాగౌడ్,వీడీసీ,గ్రామస్తుల ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు.అనంతరం ఛత్రపతి చేసిన దేశ సేవలను భారతదేశ మరాఠా సామ్రాజ్యం నెలకొల్పి మొగల్ సామ్రాజ్యాన్ని ఎదరించి మరాఠా వీరుడు పేరుగాంచిన శివాజీ అని హిందూ ధర్మ పరిరక్షణకు శివాజీ మహారాజ్ చేసిన సేవలు మరిన్ని ఆయన చేసిన సేవలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివేకానంద యూత్ సభ్యులు నాయకులు నల్ల రమేష్,రాకేష్ సాయిప్రసాద్,అనిల్ గంగాధర్,గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ సంస్థల చేతుల్లో విద్య

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** ప్రస్తుత తెలుగు రాష్ట్రాలలో అక్షరానికోలక్ష అమ్ముకునే పరిస్థితి ఉందని ఎఐఎస్ఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి బందెల నాసిర్ జి అన్నారు. గురువారం ఎఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలో సోహార్ధ సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యమమే ఊపిరిగా పోరాటాల లక్ష్యంగా విద్యా సమస్యలపై నిరంతరం పోరాడే ఎఐఎస్ఎఫ్ అని అన్నారు. రెండురాష్ట్రాలలో ప్రభుత్వాలు సంక్షేమ హాస్టల్స్‌ను, విద్యార్థులను పట్టించుకోకుండా నాణ్యమైన చదువులకు దూరం చేస్తూ విద్యార్థుల అనారోగ్యానికి కారణం అవుతున్నాయని అన్నారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ నేతు కత్తుల వంతెన మీద నడుస్తున్న చందంగా విద్యా వ్యవస్త ఉందని, 2014 లో మోదీ పదవి చేపట్టిన నాటి నుండి విద్యా వ్యవస్తలో ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని, కాషాయీకరణకి కంకణం కట్టుకున్నారని దానికి అనుగుణంగానే నేటి నూతన విద్యావిధానం ఏర్పాటు చేసిందన్నారు.

# నిర్మల్ పోలీస్ శాఖలోకి 'యామి'

నేర పరిశోధనలో ఇక మరింత వేగం..



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** నిర్మల్ జిల్లా పోలీసు విభాగంలో నేరాల అన్వేషణ,నిందితుల గుర్తింపు కోసం 'యామి'అనే శక్తివంతమైన ట్రాకర్ జాగిలం అందుబాటులోకి వచ్చింది.ఇంటిగ్రేటెడ్ ఇంటలిజెన్స్ ట్రైనింగ్ అకాడమీ(ఐఐటిఎ)లో 8 నెలల పాటు కఠినమైన శిక్షణ పూర్తి చేసుకున్న యామి,నిన్న జరిగిన పాసింగ్ అవుట్ పరేడ్‌లో ఉత్తీర్ణత సాధించి జిల్లాకు చేరుకుంది.ఈ సందర్భంగా యామి తన హ్యాండ్లర్లతో కలిసి జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ని మర్యాదపూర్వకంగా కలిసింది.బెల్జియం మాలినోయిస్ జాతికి చెందిన యామి,తన చురుకుదనం,అద్భుతమైన ఘ్రాణ శక్తితో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది.ఈ బ్రీడ్ ముఖ్యంగా నేర పరిశోధనలు, మిస్సింగ్ కేసులు, నిందితులను వెంబడించడంలో అత్యంత ఖచ్చితత్వాన్ని ప్రదర్శిస్తుంది. యామి రాకతో జిల్లా పోలీసుల సామర్థ్యం మరింత పెరుగుతుందని, శాస్త్రీయ అన్వేషణలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని ఎస్పి ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు. యామిని ప్రత్యేకంగా తీర్చిదిద్దిన హ్యాండ్లర్లు జి.పరమేశ్వర్, ఎం.సాగర్ తమ ప్రశంసా పత్రాలతో ఎస్పిని కలిశారు. ఆధునిక పద్ధతులతో నేరాలను ఛేదించే క్రమంలో ఇటువంటి ట్రాకింగ్ సహాయకులు పోలీసు విభాగానికి ఎంతో అదనపు బలమని ఎస్పి కొనియాడారు.

## ఇవిఎం గోదామును తనిఖీ చేసిన కలెక్టర్



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** కలెక్టరేట్ సమీపంలో గల ఇవిఎం గోదాము కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అన్ని రిజిస్టర్లను, సిసి కెమెరాల పనితీరు పరిశీలించారు. పోలీసు సిబ్బంది నిరంతరం మెరుగైన భద్రతను నిర్వహించాలని తెలిపారు. ఎల్లప్పుడు అగ్నిమాపక పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ)కిషోర్ కుమార్, అధికారులు సర్ఫరాజ్, రాజశ్రీ, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్‌పర్సన్‌ను కలిసిన మున్నూరుకాపు మిత్ర మండలి..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన శ్రీమతి అప్పాల కావ్య గణేష్ చక్రవర్తి ని నిర్మల్ మున్నూరుకాపు మిత్ర మండలి సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు.బుధవార్ పేటలోని చైర్‌పర్సన్ కార్యాలయం వద్ద ఈ భేటీ జరిగింది.ఈ సందర్భంగా మిత్ర మండలి ప్రతినిధులు చైర్‌పర్సన్‌కు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. మున్సిపాలిటీ అభివృద్ధిలో ఆమె విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు మిత్ర మండలి అధ్యక్షుడు అప్పాల మహేష్,ప్రధాన కార్యదర్శి గంగ్రత్ రమేష్,కార్యవర్గ సభ్యులు,సలహా మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/భైంసా :** గోపాలరావు పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, భైంసాలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి.కళాశాల ప్రాంగణం దేశభక్తి నినాదాలతో మారుమోగింది. విద్యార్థులు, అధ్యాపకులు పెద్ద ఎత్తున పాల్గొని మహారాజ్ చిత్రపటానికి పుష్పాంజలి అర్పించారు.ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు శ్రాజు డాక్టర్ ఓంప్రకాశ్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది.కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ కర్రోల్ల బుచ్చయ్య అధ్యక్షత వహించి ముఖ్య అతిథిగా ప్రసంగించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, శివాజీ మహారాజ్ శౌర్యానికి, ధైర్యసాహసాలకు, ధర్మపాలనకు, ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా నిలిచిన మహానుభావుడని పేర్కొన్నారు.గెరిల్లా యుద్ధ తంత్రంతో శత్రువులను చిత్తు చేసి స్వరాజ్య స్థాపనలో చరిత్ర సృష్టించిన మహానాయకుడని కొనియాడారు.ముఖ్యంగా స్త్రీలను తల్లి, సోదరిగా భావించి వారి గౌరవాన్ని కాపాడటంలో ముందుండిన ఆదర్శ పురుషుడని తెలిపారు.ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు దేశభక్తి గీతాలు ఆలపించి కార్యక్రమానికి మరింత ఉత్సాహాన్ని తీసుకొచ్చారు. విద్యార్థులు శివాజీ జీవిత చరిత్రపై ప్రసంగాలు చేసి ఆయన వీరగాథలను వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ రఘునాథ్, డా.పవన్‌కుమార్‌లు శివాజీ మహారాజ్ వారి సేవల గురించి ఘన నివాళులు అర్పిస్తూ, ఆయన ఆశయాలను ప్రతి విద్యార్థి జీవితంలో ఆచరణలో పెట్టాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డా.భీమారావు, డా.శంకర్, డా.సంతోష్, డా.నహీదా, డా.కల్పన దివ్య శ్రావన్య, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పంట వివరాలు నమోదు చేసుకోవాలి..



**ప్రజాపక్షం/దిలావర్‌పూర్ :** రైతులు తమ పంట వివరాలను నమోదు చేసుకోవాలని ఎఇఒ రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. కంజర్ గ్రామంలో గురువారం రోజున రైతుల యొక్క వేసంగి పంటల యొక్క వివరాలను నమోదు చేశారు. ప్రతి రైతు సాగు చేసే పంటల యొక్క వివరాలు కచ్చితంగా నమోదు చేసుకోవాలని పంటలు పండిన తర్వాత ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో పంట వివరాలు నమోదు చేసుకున్న వాటినే కొనుగోలు చేయడం జరుగుతుందని నమోదు చేసుకోకుంటే కొనుగోలు చేయరని ప్రతి రైతు పంట వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు.

## ఛత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ



**ప్రజాపక్షం/ఖానాపూర్ :** శివాజీ మహారాజ్ పోరాట పటిమను నేటి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని,ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు.ఖానాపూర్ మండలం దిలావర్పూర్ గ్రామంలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ చేసిన అనంతరం తను మాట్లాడుతూ పోరాట వీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్,నేటి యువత ఆయన పోరాట స్ఫూర్తితో జీవితంలో ఎదగాలి మనలో పోరాడే పట్టిమ ఉంటే ఎంతటి లక్ష్యం అయినా గెలవచ్చు అని అలా గెలవాలంటే నేటి యువతకి అది చదువుతోనే సాధ్యం అని ప్రతి ఒక యువత,చదువుతో ఉన్నంతంగా ఉండాలని,తల్లిదండ్రులు చూపిన మాటని వినడం వలనే తను ఇంత మంది మదిలో ఉన్నారని అలాగే యువత కూడా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతల మల్లేష్,ఉప సర్పంచ్ ఒరుగంటి రాజేశ్వర్,ఆర్ఎస్ఎస్ వ్యక్త ముత్యం,ఎంపీడీఓ రమాకాంత్,ఎమ్మార్వో సుజాత,కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు సంతోష్,యూత్ అధ్యక్షుడు హరి చరణ్,తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ కళాశాలలో వీడ్కోలు




**ప్రజాపక్షం/బాల్కొండ :** విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని లక్ష్యసాధన కోసం ప్రయత్నించాలని ఎస్సై శైలేందర్ అన్నారు. ఆదర్శ కళాశాలలో బుధవారం ఇంటర్మీడియట్ విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులు సమాజం పట్ల బాధ్యతాయుతమైన పౌరులుగా తయారవ్వాలని విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. తాను కూడా చాలా వెనుకబడిన ప్రాంతం నుంచి చాలా కష్టపడి ఎస్ఐగా బాధ్యతలు చేపట్టానన్నారు. విద్యార్థులు జీవితంలో మంచి లక్ష్యాన్ని ఏర్పరుచుకుని లక్ష్యసాధనకు కృషి చేసి ఉన్నత స్థానంలో ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు వారి జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకున్నప్పుడే గురువులకు అత్యంత ఆనందదాయకమన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ప్రసాద్, ఎస్సై శైలేందర్‌ని శాలువతో సత్కరించారు. తదనంతరం ఇంటర్మీడియట్ విద్యార్థులు నృత్యాలు, ఆటలు, పాటలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ గణేష్, పాఠశాల, కళాశాల ఉపాధ్యాయ సిబ్బంది, పాల్గొన్నారు.

## 47వ డివిజన్ కార్పొరేటర్‌కు సన్మానం

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** నిజామాబాద్ నగర పాలక సంస్థ 47వ డివిజన్ కార్పొరేటర్‌గా ఎంపికైన పంగెరా మనోహర్‌ను నిజామాబాద్ పట్టణ గాండ్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పట్టణ గాండ్ల సంఘం అధ్యక్షుడు బాసోండ్ల నాగరాజు మాట్లాడుతూ మనోహర్ గాండ్ల సంఘ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. కార్యక్రమంలో పట్టణ గాండ్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బాసోల్ల నాగరాజు, కె.మోహన్, గాండ్ల సంఘం నాయకులు కె. గోపి, హనుమండ్లు, సాయన్న, బాలరాజు, లక్ష్మి నారాయణ, కె. గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ ఆదర్శప్రాయుడు



**ప్రజాపక్షం/సోన్ :** మండలంలోని వెల్మల్,బొప్పారం గ్రామాలలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ ఇందూర్ విభాగ్ ప్రచారక్ నర్రా వెంకట శివకుమార్ మాట్లాడుతూ,పశ్చిమ భారతదేశంలో హిందూ సామ్రాజ్యాన్ని నెలకొల్పి మొఘల్,నిజాం షాహీ వంటి రాజ్యాలను ఎదురించిన శివాజీ మహారాజ్ జీవితం నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు.తన తండ్రి షాహాజీ ఆశయాలను అనుగుణంగా స్వతంత్ర మరాఠా సామ్రాజ్యా స్థాపన కోసం శివాజీ చేసిన పోరాటం మరువలేనిదని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వెల్మల్ సర్పంచ్ రాచకొండ సాగర్,బొప్పారం సర్పంచ్ దేశెట్టి నరేష్,ఉపసర్పంచ్‌లు,వీడీసీ సభ్యులు,శివాజీ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా గంగా మాత శివపార్వతుల కల్యాణం



**ప్రజాపక్షం/రాయికల్ :** రాయికల్ పట్టణంలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం రాయికల్, చెర్ల కొండాపూర్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ గంగా మాత శివ పార్వతుల కల్యాణ మహోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయం నుండి విగ్రహాల మంగళ వాయిద్యాలతో కళ్యాణ మండపంలోకి తీసుకవచ్చి,వేదికపై అలంకరించి బ్రహ్మణోత్తముల వేద మంత్రాల సాక్షిగా భక్తుల కోలాహలం మధ్య కళ్యాణం ఘనంగా నిర్వహించారు.అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. మున్సిపల్ చైర్మెన్ కట్కం రవిందర్ ,వైస్ చైర్మన్ తురగ సౌజన్య శ్రీధర్ రెడ్డి లు అమ్మవారి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ దేవుని నారాయణ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు తోపారపు రవీందర్, పల్లికొండ పోచయ్య ఉట్నూరి రమేష్ , కల్లెడ రంజిత్, చిట్యాల సురేష్ , కౌన్సిలర్ లు కల్లెడ ధర్మపురి, కునారపు మానస,తోపారపు ప్రశాంతి ,మేముల మౌనిక రాకేష్ నాయక్ పురె శ్రీధర్, పల్లి కొండ గంగాధర్, భూమేష్ ఆశన్న, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## బోధన్‌లో శివాజీ జయంతి

**ప్రజాపక్షం/బోధన్:** బోధన్‌లో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బోధన్ అంబేద్కర్ చౌరస్తాలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి మల్లారం ఆశ్రమ పీఠ్ల కృష్ణ మహారాజ్ పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షులు గోపికృష్ణ, పార్టీ కార్యకర్తలు, బిఆర్ఎస్ నాయకులు రవీందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సాఫ్ట్‌బాల్ టోర్నీకి విద్యార్థిని ఎంపిక

**ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి :** సిఎం కప్ సాఫ్ట్‌బాల్ రాష్ట్రస్థాయి టోర్నీకి కమ్మర్‌పల్లి జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని ఎస్.డి.బుష్రా ఎంపికైనట్లు పీడీ నాగభూషణం గురువారం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 20 నుండి 23 వరకు మెదక్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొంటుందని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయన్న, సర్పంచ్ హారిక అశోక్, ఉపసర్పంచ్ కొత్తపల్లి అశోక్ వీడీసీ అధ్యక్షులు బోగ రామస్వామి, సభ్యులు బుచ్చి మల్లయ్య, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని బుష్రాను అభినందించారు.

## కుర్చీలను విరాళంగా ఇచ్చిన కళాశాల అధ్యాపకులు



**ప్రజాపక్షం/బోధన్:**వర్ని మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న అధ్యాపకులు నారాయణ, అధ్యాపకురాలు తిరుమల దేవి లు వారు విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలకు గురువారం చెరో ఆరు ప్లాస్టిక్ కుర్చీలను విరాళంగా అందచేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కల్పనా కుమారి వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా శివాజీ జయంతి వేడుకలు..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:**శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా గురువారం నిర్మల్ పట్టణంలోని శివాజీ చౌక్ వద్ద ఆరె మరాఠా సంఘం ఆధ్వర్యంలో శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా హిందూ ధర్మ పరిరక్షణకు శివాజీ మహారాజ్ చేసిన సేవలు ఎనలేనివని తన రాజ్యంలోని ఆడవాళ్ల అందరిని తన శత్రురాజ్య స్త్రీలను తన తోబుట్టువు లాగా భావించి పసుపు కుంకుమ చీరలు ఇచ్చేవారని అలాంటి వీరుడు భరతఖండంలో జన్మించడం మన అదృష్టంగా భావించాలన్నారు.దేశంలో అత్యధిక విగ్రహాలు కలిగిన మహారాజ్ శివాజీ ఒక్కరేనని అన్నారు.ఈ కార్యక్రమంలో గన్‌శ్యామ్ శంకర్రావు,కదం ప్రకాష్ రావు,గజం సాయి ప్రణవ్,వెంకట్రావు,సంఘ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనులను పరిశీలించిన ఎంపిడిఒ

**ప్రజాపక్షం/కమ్మర్‌పలి:**మండలంలోని చౌట్‌పల్లిలోని పల్లె చెరువు గుట్ట వద్ద పనులను ఎంపిడిఒ చింత రాజ శ్రీనివాస్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించి మాట్లాడారు. ఉపాధిహామీ పథకంలో భాగంగా జాబ్ కార్డులున్న ప్రతి కూలీకి పనులు కల్పించేలా పనులను నిర్వహిస్తున్నామని తెలిపారు. పని ప్రదేశంలో నిర్వహిస్తున్నామని తెలిఅపరు. పని ప్రదేశంలో ప్రతి కూలీ సమయం వృధా చేయకుండా పనులు నిర్వహించాలని నిర్వహించిన పనులకు కొలతల ప్రకారం డబ్బులు చెల్లించడం జరుగుతుందని పని చేస్తున్న కూలీలకు సూచించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శివ, ఫీల్డ్ అసిస్టెంట్ షేక్ సాదుల్లా పాల్గొన్నారు.



## అభివృద్ధికి నిదర్శనం బిఆర్ఎస్ పోరాటమే మా నిరంతర లక్ష్యం



**ప్రజాపక్షం/భీమ్‌గల్:**గత ప్రభుత్వ హయాంలో ఒక సామాన్య పట్టణాన్ని అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చిన ఘనత బిఆర్ఎస్ పార్టీదని, మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. పట్టణ ప్రగతే ధ్యేయంగా సుమారు 80 శాతం అభివృద్ధి పనులను పూర్తి చేసి ఆధునిక హంగులతో పట్టణ రూపురేఖలను మార్చటం జరిగిందన్నారు. గురువారం పట్టణంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో టీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేములప్రశాంత్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఇటీవల జరిగి న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల తీర్పును గౌరవిస్తున్నామన్నారు.

**ప్రజాతీర్పు శిరోధార్యం:** బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా ఇంతటి అభివృద్ధి జరిగినప్పటికీ, ఎన్నికల ఫలితాల్లో పట్టణ ఓటర్లు ఆశించిన స్థాయిలో పార్టీలో మొగ్గు చూపకపోవటం కొంత నిరాశ కలిగించినా, ప్రజల తిర్పును మేము గౌరవిస్తున్నామని బిఆర్ఎస్ ఎప్పుడూ ప్రజల పార్టీ అన్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా మా ప్రయాణం ప్రజల కోసమే కొనసాగుతుందని మాపై నమ్మకంతో గెలిపించిన కౌన్సిలర్లతో ప్రజల పక్షాన పోరాడుతామన్నారు.

నలుగురు కౌన్సిలర్ల అండతో పట్టణ సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తాం :

**అధికార పార్టీకి మా డిమాండ్లు :**

ప్రస్తుత కాంగ్రెస్ నాయకులకు ప్రభుత్వానికి మేము కొన్ని సూచనలు చేస్తున్నాం. గతంలోనే మేము 10 కోట్ల నిధులను మంజూరు చేసిన పెండింగ్ పనులను తక్షణమే ప్రారంభించాలి. ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 40 కోట్ల నిధులతో ప్రారంభించిన వెజ్ అండ్ నాన్‌వెజ్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు పూర్తి చేయాలన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కుల ప్రారంభించిన బస్ డిపోను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకరావలని డిమాండ్ చేశారు. ప్రజల సౌకర్యార్థం మొదలుపెట్టిన పనులను రాజకీయ కారణాలతో నిలిపివేయకుండా కొనసాగించాలని వేముల కోరారు.

## మార్చి 20 వరకు పత్తి కొనుగోలు పొడిగించాలి




**ప్రజాపక్షం / రెబ్బన:**సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు చేసే గడువును మార్చి 20వ తేదీ వరకు పొడిగించాలని కోరుతూ రెబ్బన తహసీల్దార్ సూర్య ప్రకాష్‌కు మండల రైతులు వినతిపత్రం అందజేశారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో రైతులు, నాయకులు కలిసి ఈ వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ జడ్‌పిటిసి సభ్యులు దుర్గం సోమయ్య మాట్లాడుతూ ప్రస్తుత నిబంధనల ప్రకారం ఈ నెల 20వ తేదీతో సిసిఐ కేంద్రాల్లో పత్తి కొనుగోలు సమయం ముగుస్తుందని తెలిపారు. అయితే రెబ్బన మండలంలో 90 శాతం మంది రైతులు పత్తి సాగు చేస్తున్నారని, అందరికీ అవకాశం కల్పించేందుకు మరో నెల రోజులు అంటే మార్చి 20 వరకు గడువు పొడిగించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. సమయం తక్కువగా ఉండటం వల్ల రైతులు ఇబ్బందులు పడే అవకాశం ఉందని, దీనిపై అధికారులు సానుకూలంగా స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గం దేవాజీ, మాజీ సర్పంచ్‌లు లెండుగురే గంటుమేర, చెన్న సోమశేఖర్, గంగాపూర్ ఆలయ కమిటీ చైర్మన్ లెండుగురే జయరాం, మొర్లే తులసిరామ్, వార్డు సభ్యులు వడై కాంతరావు, కాంగ్రెస్ యువ నేత సోనాలే సంతోష్ బాబు, రత్నం ఆనంద్ రావు, రైతులు లెండుగురే దేవయ్య, లెండుగురే ఆనంద్ రావు, లెండుగురే ధర్మయ్య పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/శంకరపట్నం:**సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో జరుగుతున్న అక్రమాలపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోకుంటే బిజెపి ఆధ్వర్యంలో బాధితులతో రెండు రోజుల్లో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్‌రెడ్డి హెచ్చరించారు .మండల కేంద్రంలోబిజెపి మండల అధ్యక్షుడు ఎనుగుల అనిల్ ఆధ్వర్యంలో సిఎంఆర్ఎఫ్ బాదితులతో కలిసి ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆధికార పార్టీకి చెందిన కొంతమంది లబ్దిదారులకు చెక్కులు అందకుండా చేస్తున్నారని ఆరోపించారు.కొంతమంది చెక్కులనైతే అదే పేరుతో కలిగిన ఇతర వ్యక్తుల ఖాతాలలో వారి అనుచరుల చేత జమచేసి విడిపించుకొని అక్రమాలకు పాలుపడుతున్నారని ఆరోపించారు.అట్టి బాదితుల వివరాలు వెల్లడించారు.పేద ప్రజల వైద్యఖర్చుల నిమిత్తం వచ్చిన సహాయాన్ని స్వాహ చేస్తున్న వారిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇట్టి అక్రమాలపై అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని రోజురోజుకు వీరి అక్రమాలు బయటపడుతున్నాయని నియోజకవర్గస్థాయిలో విచారణ చేపడితే మరిన్ని అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని పేర్కోన్నారు .రెండు రోజులలో లబ్దిదారులకు న్యాయం చేసి అక్రమార్కులపై చర్యలు తీసుకోకుంటే బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.కాగా కరీంపేట గ్రామానికి చెందిన బాదితుడు బొజ్జ లింగయ్య కుమారుడు దేవేందర్ మాట్లాడుతూ తన తండ్రి పేరున 2025జనవరి 6న 34000 రూ. మంజూరు కాగా ఇప్పటివరకు చెక్కు ఇవ్వలేదని ఇటివల మా నాన్న చనిపోయారని ఇప్పుడు ఎవ్వరికి చెక్కు ఇస్తారని విలపించాడు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాసమల శ్రీనివాస్ బిజిలి సారయ్య,చుక్కల శ్రీ సాయి ప్రకాశ్ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## మున్సిపల్ చైర్‌పర్సన్‌గా షాహిన్ బాధ్యతల స్వీకారం



**ప్రజాపక్షం / కాగజ్ నగర్:**కాగజ్ నగర్ పట్టణ పురపాలక సంఘం చైర్మన్ గా షాహిన్ సుల్తానా బుధవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. పురపాలక కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పదవీ బాధ్యతలు చేపట్టి, పట్టణ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలో మౌలిక వసతుల కల్పన, పారిశుధ్య సమస్యల పరిష్కారం, తాగునీటి సరఫరా మెరుగుదల, రహదారుల అభివృద్ధి వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రజల సహకారంతో పారదర్శక పరిపాలన అందించడమే తమ లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎల్‌సి దండే విఠల్ హాజరై నూతన చైర్‌పర్సన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ అభివృద్ధి కోసం అందరూ సమిష్టిగా కృషి చేయాలని, ప్రజల సమస్యల పరిష్కారంలో పురపాలక సంఘం కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తిరుపతి, మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. నూతన చైర్‌పర్సన్‌ను పూలమాలలతో ఘనంగా అభినందించారు.

## బోరుమోటారుకు మరమ్మతులు



**ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి :**మండలంలోని హసకొత్తూర్ గ్రామంలోని 3వ వార్డులో గత 10 రోజుల క్రితం బోరుమోటారు చెడిపోయింది. దీంతో ఆ వార్డులో తాగునీటి సమస్య ఏర్పడింది. సమస్యను కాలనీవాసులు గ్రామపంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లారు. మరమ్మతులు చేయించటానికి నిధులు లేవని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని కాలనీవాసులు ఆరోపించారు. కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పడిగెల ప్రవీన్‌కు కాలనీవాసులు సమస్యను విన్నవించగా వెంటనే స్పందించి తన స్వంత ఖర్చులతో బోరుమోటారుకు మరమ్మతులు చేయించి తాగునీటి సమస్యను పరిష్కరించారు. కాలనీవాసులు పడిగెల ప్రవీన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు మెంబర్ చెరుకు రాకేష్, మోదీని శ్రీధర్, మూర్తి, దేవి శ్రీను, విశాల్, రాజేశ్వర్, రంజిత్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## 'సూపర్ టాలెంటెడ్ కిడ్' అవార్డులు అందుకున్న బాలుడికి కలెక్టర్ అభినందనలు..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:**జిల్లాకు చెందిన సౌజన్య,రాకేశ్ దంపతుల కుమారుడు కేవలం 19 నెలల వయసులోనే 50 మీటర్ల దూరాన్ని 36 సెకన్లలో పూర్తి చేసి అరుదైన ప్రతిభను చాటుకున్నాడు.ఈ అసాధారణ ప్రతిభకు గాను బాలుడు (నోబెల్ వరల్డ్ రికార్డ్,ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ) సంస్థల నుండి 'సూపర్ టాలెంటెడ్ కిడ్' అవార్డులు అందుకున్నాడు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం తన ఛాంబర్‌లో బాలుడిని,అతని తల్లిదండ్రులను అభినందించారు.శాలువాతో సన్మానించి,మెడల్స్,సర్టిఫికెట్లు సాధించడం జిల్లాకు గర్వకారణమని కొనియాడారు.భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించేలా బాలుడిని ప్రోత్సహించాలని కుటుంబ సభ్యులకు సూచించారు.అనంతరం స్థానిక సంస్థ అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తన ఛాంబర్‌లో బాలుడికి,కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగుల వేతనాలు చెల్లింపుకు కృషి



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:**నిర్మల్ జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసంం తన వంతు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.కలెక్టర్ కార్యాలయంలో గురువారం ఆమె ఐ ఎన్ టి యు సి అనుబంధ ప్రజారోగ్య వైద్య ఉద్యోగుల సంఘం 3194 యూనియన్ జిల్లా డైరీ క్యాలెండర్ ను ఆమె ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో క్షేత్రస్థాయిలో ఆరోగ్య సిబ్బంది అందిస్తున్న సేవలను అభినందించారు.ఆరోగ్య శాఖలో ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.జాతీయ ఆరోగ్య మిషన్ కింద పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల వేతనాల చెల్లింపు విషయములో చర్యలు తీసుకోవాలని కోరగా ఆమె సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కృష్ణమోహన్ గౌడ్ కన్నయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ రమణారెడ్డి రాష్ట్ర ముఖ్య సలహాదా సురేష్,నరసింహస్వామి,మధు,సాయమ్మ,భువనేశ్వరి,సాయినాథ్,కిషన్ ప్రసాద్ పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలులో సిసిఐ సిబ్బంది నిర్లక్ష్యం

**ప్రజాపక్షం/కౌటాల :** కౌటాల మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిన్నింగ్ మిల్లు వద్ద గురువారం పత్తి రైతులు ఆందోళనకు దిగారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిబ్బంది తీరుపై మండిపడుతూ రోడ్డుపై ధర్నా నిర్వహించారు. తమ ఆవేదనను పట్టించుకోకుండా సిసిఐ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి పత్తిని విక్రయించేందుకు వచ్చిన రైతుల వాహనాలను సిసిఐ సిబ్బంది కారణం లేకుండా తిరస్కరిస్తున్నారని బాధితులు ఆరోపించారు. పత్తిని ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకోవాలని, ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండంటూ సిబ్బంది దురుసుగా సమాధానం ఇస్తున్నారని వారు పేర్కొన్నారు. 6 నెలల పాటు కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి వస్తే, అధికారులు కనీస గౌరవం ఇవ్వకుండా అవమానకరంగా మాట్లాడుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని, పత్తిని ఎందుకు రిజెక్ట్ చేస్తున్నారో స్పష్టమైన కారణాలు తెలపాలని రైతులు డిమాండ్ చేశారు. రైతులను అవమానించిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని, పత్తి కొనుగోళ్లు సజావుగా సాగేలా ఉన్నతాధికారులు జోక్యం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.



## శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/కౌటాల :** కౌటాల మండల కేంద్రంలోని ఆరే సంక్షేమ సంఘం భవనంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆరే సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శివాజీ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాల్లో శివాజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ వేడుకల్లో భాగంగా ఆయా చోట్ల జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు నరూలే వానూ పటేల్, భారతీయ మరాఠా మహా సంఘ్ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎల్ములే దత్తు పటేల్, వసంత్ రావ్ పటేల్, రాదే శ్యామ్, మనోహర్, దామోదర్, పాల్గొన్నారు.

## వైస్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన అనిత

**ప్రజాపక్షం/కాగజ్ నగర్ :** కాగజ్‌నగర్ మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన డా. కొత్తపల్లి అనితను బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అభినందించారు. గురువారం హైదరాబాద్‌లోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు, రాష్ట్ర సంఘటన మంత్రి చంద్రశేఖర్ తివారి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవేందర్ గౌడ్ కలిసి ఆమెను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కాగజ్ నగర్ పట్టణ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డా. కొత్తపల్లి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు ధోని శ్రీశైలం, మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ భూమన్న పాల్గొన్నారు.

## అంగన్వాడీ కమిటీ ఏర్పాటు.. యూనిఫాంల పంపిణీ

**ప్రజాపక్షం/రెబ్బన :** అసిఫాబాద్ జిల్లా రెబ్బన మండలంలోని నంబాల అంగన్వాడీ కేంద్రం 3లో అంగన్వాడీ స్థాయి పర్యవేక్షణ, సహాయక కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో మొత్తం 11 మంది సభ్యులను ఎంపిక చేయగా సర్పంచ్ చైర్‌పర్సన్‌గా, అంగన్వాడీ టీచర్ కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వహించనున్నారు.

కమిటీ ఏర్పాటు అనంతరం సర్పంచ్ చేతుల మీదుగా అంగన్వా డీ స్కూల్ పిల్లలకు యూనిఫాంలను పంపిణీ చే శారు. పిల్లల విద్యా అభివృద్ధి, సంక్షేమం కోసం గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని సర్పంచ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా బంద్ ప్రశాంతం..



**ప్రజాపక్షం/మంచిర్యాల :** క్యాతనపల్లి మున్సిపాలిటీ అధికార పీఠం దక్కించుకునే క్రమంలో సాగుతున్న రాజకీయ యుద్ధం అరెస్టుల పర్వానికి దారితీసింది. చెన్నూరు మాజీ ఎంఎల్ఎ బాల్క సుమన్ తో పాటు బిఆర్ఎస్ కీలక నాయకులు మూల రాజిరెడ్డి, గోగుల రవీందర్ రెడ్డిలను పోలీసులు అరెస్టు చేయడంతో జిల్లా రాజకీయాలు ఒక్కసారిగా అట్టుడికాయి. బిఆర్ఎస్, సిపిఐ నాయకులపై కేసులు నమోదు చేసిన పోలీసులు, వారిని 14 రోజుల రిమాండ్ నిమిత్తం ఆదిలాబాద్ జైలుకు తరలించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్, సిపిఐ పార్టీల మధ్య నెలకొన్న ఆధిపత్య పోరు ఈ అరెస్టులతో పతాక స్థాయికి చేరింది. ఈ పరిణామాల వెనుక రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపి గడ్డం వంశీ కృష్ణ, డిసిసి అధ్యక్షుడు రఘునాథ్ రాజకీయ కుట్ర ఉందని ప్రతిపక్షాలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తాయి. అరెస్టులకు నిరసనగా బిఆర్ఎస్, సిపిఐ శ్రేణులు గురువారం ఇచ్చిన జిల్లా బంద్ పిలుపునకు ప్రజల నుంచి భారీ స్పందన లభించింది. మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూరు నియోజకవర్గాల్లో వ్యాపార, విద్యా సంస్థలు స్వచ్ఛందంగా మూతపడ్డాయి. జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు భారీ బైక్ ర్యాలీ చేపట్టి సుమన్ అరెస్ట్‌ను ఖండించారు. చెన్నూరు నియోజకవర్గంలోని భీమారంలో రహదారిపై నిరసన చేస్తున్న బిఆర్ఎస్ కార్యకర్తలను పోలీసులు అడ్డుకోవడంతో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. బెల్లంపల్లిలో మాజీ ఎంఎల్ఎ దుర్గం చిన్నయ్య ఆధ్వర్యంలో బంద్ సంపూర్ణంగా కొనసాగింది. పలు చోట్ల నిరసనకారులను పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్లకు తరలించారు.

## నేడు బ్రహ్మోత్సవాలపై సమన్వయ సమావేశం

**ప్రజాపక్షం/ధర్మపురి :** ప్రముఖ పుణ్యక్షేత్రం,జగిత్యాల జిల్లా ధర్మపురి క్షేత్రంలో ఈనెల 27 నుండి 11 మార్చి వరకు నిర్వహించనున్న శ్రీ లక్ష్మీ నృసింహస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై శుక్రవారం జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు.స్థానిక పాత టీటీడీ కళ్యాణ మండపంలో శుక్రవారం మధ్యాహ్నం ఒంటిగంటకు సమావేశం ప్రారంభమవుతుందని కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఏటా జరిగే శ్రీ లక్ష్మీ నృసింహస్వామి బ్రహ్మోత్సవాల ఉత్సవాలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుండి భారీ సంఖ్యలో భక్తులు తరలిరానున్నారు.ఈమేరకు వివిధ శాఖల పక్షాన అవసరమైన సౌకర్యాల కల్పనకై ముందస్తు సమన్వయ సమావేశం నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ సంకటాల శ్రీనివాస్ తెలిపారు. బ్రహ్మోత్సవాలలో ప్రధాన వేడుకలైన స్వామివారల



కళ్యాణ మహోత్సవం,డోలోత్సవం,తెప్పోత్సవం,రథోత్సవం లకు వేలాదిగా భక్తులు క్షేత్రానికి పోటెత్తనున్నారు. ఈమేరకు భక్తులకు విస్తృత సౌకర్యాలు కల్పించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు సమావేశానికి హాజరుకానున్నారు.సమావేశంలో చర్చించిన అంశాలపై ఈనెల 26 వరకు ఏర్పాట్లు పూర్తి చేయాల్సిఉంటుందని ఈఓ శ్రీనివాస్ తెలిపారు.

## అనుమతులు లేని స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/మందమర్రిః** మందమర్రి మండల కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా, అనుమతులు లేకుండా ఏర్పాటు చేస్తున్న శివాని శ్రీ రామ్ స్కూల్ పై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఐక్య విద్యార్థి సంఘాల జెఎసి డిమాండ్ చేసింది. గురువారం మందమర్రిలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంచిర్యాల జిల్లా ఐక్య విద్యార్థి సంఘాల జెఎసి చైర్మన్ చిప్పకుర్తి శ్రీనివాస్, విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు బచ్చలి ప్రవీణ్ కుమార్ మాట్లాడారు. విద్యాశాఖ నుండి ఎలాంటి షిఫ్టింగ్ అనుమతులు పొందకుండా, భవన నిర్మాణం పూర్తి కాకముందే పాఠశాలను ప్రారంభించేందుకు సిద్ధమవ్వడంపై వారు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 1 ప్రకారం ఉండాల్సిన కనీస మౌలిక వసతులు, ఫైర్ సేఫ్టీ, ప్లే గ్రౌండ్ వంటి సౌకర్యాలు ఏవీ లేకుండానే స్కూల్ నిర్వహణకు ప్రయత్నించడం చట్ట విరుద్ధమని వారు స్పష్టం చేశారు. అనుమతులు లేకుండానే టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది నియామకాలు చేపట్టడం, ప్రకటనలు ఇవ్వడం ద్వారా తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఇటువంటి అక్రమ చర్యల వల్ల విద్యార్థుల భద్రతకు ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందని, సంబంధిత అధికారులు తక్షణమే విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రేగుంట క్రాంతి కుమార్, పురేళ్ల నితీష్, వి. శ్రీధర్ పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/కాసిపేట :** కాసిపేట మండలంలోని పెద్దనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను గ్రామ యువత గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, అనంతరం జెండాను ఆవిష్కరించారు. హిందూ ధర్మ రక్షణకు, స్వరాజ్య స్థాపనకు శివాజీ మహారాజ్ తన జీవితాన్ని అంకితం చేశారని ఈ సందర్భంగా గుర్రం భాను ప్రసాద్ కొనియాడారు. ఆయన పరిపాలనలో అన్ని మతాల వారికి సమాన గౌరవం లభించిందని, ధర్మం, దేశభక్తి, న్యాయం, స్వాభిమానానికి ఆయన ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. యువత శివాజీ ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత బచ్చల హర్షిత్, తిప్పారపు బన్నీ, కాపురపు సన్నీ, ఉమ్మడి సందీప్, బండారు వినయ్, సాయి, పంభాల సన్నీ, శేఖర్, తాటికర్ల హరీష్, వెంకటేష్ పాల్గొన్నారు.

## ఉద్యోగుల కుటుంబ వివరాల నమోదు తప్పనిసరి

**ప్రజాపక్షం/శ్రీరాంపూర్ :** సింగరేణి ఉద్యోగులు తమ కుటుంబ సభ్యుల వివరాలను ఆన్ లైన్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునుగంటి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. సంస్థ డైరెక్టర్ పా ఆదేశాల మేరకు ఏరియాలోని ఉద్యోగులందరూ తమ కుటుంబ సభ్యుల ఆధార్, మొబైల్ సంఖ్యలతో పాటు బ్లడ్ గ్రూప్ వివరాలను అప్డేట్ చేయాలని పేర్కొన్నారు. కొన్ని గనులు, విభాగాలకు చెందిన ఉద్యోగులు ఇప్పటికీ వివరాలను నమోదు చేయలేదని ఆయన వెల్లడించారు. ద్యోగులు ఆలస్యం చేయకుండా తమ వివరాలను సంబంధిత విభాగాలకు అందజేయాలని సూచించారు.

## సబ్సిడీపై వ్యవసాయ యంత్రాల పంపిణీ

**ప్రజాపక్షం/కాగజ్ నగర్ :** కాగజ్ నగర్ మండలంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో గురువారం వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద రైతులకు సబ్సిడీపై యంత్ర పరికరాలను సిర్పూర్ శాసనసభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్సిడీపై ఎలాంటి పరికరాలు కావాలన్నా రైతులు వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాగజ్ నగర్ డివిజన్ కు వ్యవసాయ యాంత్రీకరణ కింద ఒక కోటి 30 లక్షల రూపాయలను ప్రభుత్వం కేటాయించిందని, ప్రభుత్వం అందించే ప్రతి యంత్రాన్ని ఉపయోగించుకుని సాగులో మంచి లాభాలు పొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని రైతులకు ఐదు కల్టివేటర్లు, 15 తైవాన్ స్ప్రేయర్లు, పవర్ వీడర్లు, బేలర్లు, ఇతర పరికరాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ మనోహర్, డిఎఒ వెంకట్, ఎఒ రామకృష్ణ, ఎఎంసి చైర్మన్ దేవయ్య, ఎఇఒలు, రైతులు పాల్గొన్నారు.

## మంచి చేసే వారిని గుర్తించడంలో కాంగ్రెస్ విఫలం

**ప్రజాపక్షం/చెన్నూరు :** ప్రజలకు మంచి చేసే వారిని గుర్తించడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని ఆ పార్టీ నాయకుడు లాపాక నారాయణ విమర్శించారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసిన రెబల్ అభ్యర్థులను పార్టీ నుండి సస్పెండ్ చేస్తామని మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పేర్కొనడం బాధాకరమని అన్నారు. ప్రజలకు తమ వంతుగా సేవ చేయాలనే ఆలోచనతోనే ఎన్నికల బరిలో ఉన్నామని, ఒకవేళ పార్టీ నుండి సస్పెండ్ చేసినా కుంగిపోయేది లేదని స్పష్టం చేశారు. ప్రజల ఆశీర్వాదం ఉంటే పార్టీ మద్దతు లేకపోయినా రానున్న మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక నాయకులు అర్జున్, సందీప్, రాజిరెడ్డి పాల్గొన్నారు.